హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ఉదయం * హైదరాబాదు మంగళవారం 20-4-1976

THE ANDHRA PATRIKA Regd. H/HD-231

సంపుటం : 63 సంచిక : 18 పుటలు : 4 వెల : 25 పైసలు

304889.



దౌత్యసంబంధాల పునరుద్ధరణతో సహా అన్ని విషయాలపై పాకిస్తాన్‌తో చర్చలు

భుట్టోకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాల పునరుద్ధరణకు తీసుకోవలసిన చర్యలలోనూ, విమాన, రైలు, రోడ్డు సంబంధాల పునరుద్ధరణ, ఒండొరుల దేశాలపై విమానయానాల పునరుద్ధరణ మున్నగు సెండింగు విషయా లన్నిటినీ చర్చించటానికి సిద్ధంగా వున్నట్లు భారత్ పాకిస్తాన్‌కు తెలియచేసింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గత 11 వ తేదీన పాక్ ప్రధాని శ్రీ భుట్టోకు వ్రాసిన లేఖలో ఈ ప్రతిపాదన చేయబడింది. శ్రీ భుట్టో గత మార్చి 27 న వ్రాసిన లేఖకు సమాధానంగా శ్రీమతి గాంధి ఈ లేఖ వ్రాశారు.

శ్రీ భుట్టో తమ లేఖలో అంతర్జాతీయ పోటటం వల్ల ఒండొరుల ప్రాంతాలపై విమానయానాల పునరుద్ధరణ విషయంలో ఉభయదేశాల మధ్య యింతకుముందు రెండు సార్లు జరిగిన చర్చలు విఫలమైనాయని.

ఉభయ దేశాల మధ్య యిప్పుడు చర్చలు ఏ పద్ధతిలో జరుగగలవో వివేశాంగశాఖ ప్రతినిధి వెల్లడించలేదు. అయితే ఈ విషయం పాక్ వైఖరిపై ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు. పాకిస్తాన్ వార్తా సంస్థలు యిటీవల సాగిస్తున్న భారత వ్యతిరేక ప్రచారం భారత్‌కు చాల ఆందోళన కలిగించిందని, ఈ ప్రచారం సిమ్లా ఒప్పందం లక్ష్యించిన సమరస భావానికి విరుద్ధమని ఆయన చెప్పారు.

సిమ్లా ఒప్పందం క్రింద మామూలు సంబంధాల పునరుద్ధరణకు తీసుకోవలసిన చర్యలలో ఆఖరిచర్యగా దౌత్య సంబంధాల పునరుద్ధరణ పేర్కొనబడింది. పాక్ వైఖరి వల్ల విమానయానాల పునరుద్ధరణ వంటి మొదటి చర్యలే యింకా ఒక దారికి రాలేదు. శ్రీమతి గాంధి తమ తాజా లేఖలో దౌత్య సంబంధాల పునరుద్ధరణ చర్యలను సైతం భారత్ చర్చించటానికి సిద్ధంగావుందని తెలియచేశారు.

తుంబాను నుంచి రాకెట్ ప్రయోగం

త్రివేంద్రం, ఏప్రిల్ 19: తుంబా రాకెట్ ప్రయోగకేంద్రంనుంచి నిన్న అర్ధ రాత్రి 12—55 కు బేరియం, విధియం పేలోడ్స్‌తో సౌంటార్— 11 రాకెట్ జయప్రదంగా ప్రయోగించబడింది. ఈ రాకెట్ లిథియం పొగలను 128—150 కిలోమీటర్ల ఎత్తులోను, బేరియం పొగలను 138—160 కిలోమీటర్ల ఎత్తులోనూ విడిచిపెట్టింది.

ఈ ప్రయోగంవల్ల స్తబ్ధవాయువుల గురించి వాతావరణంలోని విద్యుత్సమీకరణ గురించి విలువైన సమాచారం తెలిసింది అని అధికార ప్రకటన వెల్లడించింది. ఈ రాకెట్ పేలోడ్‌లు గూడా దేశంలో తయారుచేయబడినవేనని ఈ ప్రకటన తెలిపింది.

హైదరాబాదు, ఏప్రిల్ 19: హైదరాబాద్ స్టేషన్ పార్సెల్ ఆఫీసులో పనిచేస్తున్న ఒక లగేజక్లర్క్, ఒక మార్కరూ సస్పెండు చేయబడ్డారు. కొన్ని సరుకులు బుక్‌చేయటానికి లంచం పడుతుండగా విజిలెన్స్‌శాఖ వారు వారిని పట్టుకున్నారు.

హరిజనవాడల విద్యుదీకరణ ఖర్చు భరించే గ్రామాల కే ఎలెక్ట్రిసిటీ

శ్రీ బుర్రా వెంకటప్పయ్య విస్పష్ట ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 19.: హరిజన వాడల్లో అయ్యే విద్యుచ్ఛక్తి వాడకం ఖర్చును కూడా పంచాయితీలు భరిస్తేనే గ్రామాల విద్యుద్దీకరణ కార్యక్రమాన్ని కొనసాగించగలమని భారత గ్రామీణ విద్యుద్దీకరణ కార్పొరేషన్ దేశంలో విద్యుత్ సౌకర్యం పొందని గ్రామాల పంచాయితీలను హెచ్చరించింది.

కార్పొరేషన్ నిర్ణయాన్ని ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ బుర్రా వెంకటప్పయ్య నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

హరిజనవాడల విద్యుదీకరణ ఆర్థికంగా లాభసాటి కాదనో లేక సాంకేతిక తదితర మైన ఇబ్బందులు వున్నవనో, ఇదివరలో దాదాపు పదిన్నర వేల గ్రామాల విద్యుదీకరణ కార్యక్రమంలో హరిజనవాడలు జేర్చబడలేదు. కొన్ని చోట్ల, హరిజనవాడల్లో విద్యుత్ వాడకం ఖర్చు భరిస్తామని హామీనిచ్చి, తరువాత డబ్బు చెల్లించని సందర్భాలు కూడా వున్నాయి. ఏమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆతరువాత ప్రత్యేకంగా నాల్గున్నర కోట్ల రూపాయలు తన పదిన్నర వేల హరిజన వాడల విద్యుదీకరణకై విద్యుదీకరణ కార్పొరేషన్‌కు మంజూరు చేసింది. ఇందులో సగం డబ్బు ఖర్చు చేసి, అయిదు వేలకు పైగా హరిజనవాడలకు విద్యుత్ సరఫరా కల్పించారు. అయితే కొత్త గ్రామాల విద్యుదీకరణ మాత్రం పై షరతులకు లోబడి వుంటుంది.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు 115 పథకాల క్రింద ఇప్పటికి 1500 గ్రామాలను విద్యుద్దీకరించారు. ఇంకా 3500 గ్రామాలకు ఈ పౌకర్యాల కల్పించవలసి వున్నది. దీనిని బట్టి, ఈ సంస్థ పెట్టిన షరతుకు పంచాయితీలు ఖచ్చితంగా అంగీకరించి ముందుకు వస్తేనే, ఈ మిగిలిన గ్రామాల విద్యుదీకరణ అనేది సాధ్యపడవచ్చు.

గ్రామీణ విద్యుదీకరణకు సంబంధించి ఇకముందు జిల్లావారీ ప్రణాళికాబద్ధంగా ముందుకు పోవడం అవసరమని రెండురోజుల పాటు ఈ విషయమై జరిగిన సదస్సు అభిప్రాయపడినట్లు శ్రీ వెంకటప్పయ్య చెప్పారు. ఈ కార్యక్రమాలకోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఎక్కువ చేయాలని సదస్సు కోరింది. విద్యుత్ సరఫరా జరగకుండా పంచాయితీలపై బాధ్యత విధించాలనీ, విద్యుత్‌వాడకంబిల్లులు తయారు చేయడంలో అవకతవకలు జరుగకుండా చేయడానికి పద్ధతులు మార్చాలనీ గ్రామాల్లో ఇళ్లవైరింగ్‌లో కాంట్రాక్టర్లు జరుపుతున్న మోసాన్ని అరికట్టడానికి విద్యుత్సమీకరణలో వైరింగ్ బాధ్యత చేపట్టాలనీ కూడా సదస్సు కోరింది.

వైరింగ్ విషయంలో విద్యుత్సమీకరణ లోపాలగలదని విలేఖరుల సమావేశానికి హాజరైన రాష్ట్ర విద్యుత్సమీకరణ అధ్యక్షుడు శ్రీ నార్ల రాఘవరావు చెప్పారు. మిగిలిన సిఫారసులు కూడా పరిశీలించబడగలవని ఆయన తెలిపారు.

సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ ప్రశంసనీయంగా పనిచేస్తున్నదని శ్రీ వెంకటప్పయ్య అన్నారు. రాయచోటి, అనకాపల్లి సహకారసంఘాలు కూడా త్వరలోనే పని ప్రారంభిస్తాయని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఐదవ పంచవర్ష ప్రణాళికకు కొన్ని నెలల్లో నిర్దిష్టస్వరూపం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: అయిదవ పంచవర్ష ప్రణాళికకు రానున్న కొన్ని నెలల్లో ఒక నిర్దిష్ట స్వరూపం ఏర్పడటమేగాక 6 వ పంచవర్ష ప్రణాళిక (1979—84) స్వరూపాన్ని గురించి గూడా ఈ ప్రణాళిక స్థూలమైన సూచనలను చేయగలదని ప్రణాళికా సంఘం వర్గాల ద్వారా తెలిసింది. 5 వ ప్రణాళిక ఇంకా ముసాయిదా రూపంలోనే వుంది.

1976—77 వార్షిక ప్రణాళికకు సంబంధించిన పత్రాన్ని ప్రణాళికా సంఘం వచ్చే నెల పార్లమెంటు ముందుంచనున్నది.

పంచవర్ష ప్రణాళిక సిద్ధంఅయేలోపల ప్రణాళికాకాలానికి సంబంధించి వార్షిక ప్రణాళికను రూపొందించడం ఇది మూడవసారి.

అయితే గడచిన రెండేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఇంధనాలకొరత, ఆహార సంక్షోభం, ద్రవ్యోల్బణం వంటి అనాంత రాలను తట్టుకునే విధంగా 5 వ ప్రణాళిక ముసాయిదా పత్రంలో నిర్దేశించబడిన లక్ష్యాల పరిధిలోనే వార్షిక ప్రణాళికలను ప్రణాళికా సంఘం రూపొందించింది.

ఇప్పుడు ధరలను నియంత్రించడం అన్నిటికంటే ప్రాధాన్యతనివ్వడం, పారిశ్రామికఉత్పత్తి క్రమంగా పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నందువల్ల, అభివృద్ధి కార్యక్రమాలను పునరుద్ధరించడానికి 1976—77 వార్షిక ప్రణాళికలో కేటాయించబడి అధికం చేయబడుతుందని ప్రణాళికా సంఘం వర్గాలు సూచించాయి.

ప్రభుత్వరంగంలో రు 7852 కోట్లు పెట్టబడి పెడుతున్నందువల్ల ఉద్యోగావకాశాలు అధికం కాగలవని భావిస్తున్నారు. ప్రణాళికలో ఉద్యోగ కల్పనకు సంబంధించిన అంశాలను నిర్దిష్టంగా నిర్వచించవలసిన అవసరం వున్నదని ప్రణాళికాసంఘం భావిస్తోంది.

వ్యవసాయరంగానికి ముఖ్యంగా ఆహారోత్పత్తికి, ఇంధన ఉత్పత్తికి ప్రణాళికా సంఘం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అలాగే ఉక్కు, ఎరువుల వంటి కొన్ని ప్రాథమిక పరిశ్రమలకు కూడా తగు ప్రాధాన్యాన్ని కల్పిస్తోంది.

షెడ్యూల్డుతెగల జాబితాలో మత్స్యకారులను చేర్చాలని కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి

విశాఖపట్నం, ఏప్రిల్ 19: మత్స్యకారులను షెడ్యూల్డుతెగల జాబితాలో చేర్చవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని హరిజన సంక్షేమమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వెల్లడించారు.

రాష్ట్ర మత్స్యకారుల సమాఖ్య సమావేశంలో గతరాత్రి ఇక్కడ మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ప్రత్యేక హక్కులు తమ మత్స్యకారులకు షెడ్యూల్డు తెగలకు ఇచ్చే అన్ని సదుపాయాలనూ కలుగజేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు.

జూన్ 7 వ తేదీన ముఖ్యమంత్రి పాదయాత్ర

(స్వకీయ విలేఖరి)

తిరుమల, ఏప్రిల్ 19: మంత్రులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, భూదాన ఉద్యమ కార్యకర్తలతో సంఘాలుగా ఏర్పడి జూన్ 7 వ తేదీన రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పర్యటించి భూసంస్కరణ, చెట్టు, నాటడం మొదలైన కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

ఇక్కడ భూదాన రజతోత్సవాల ముగింపు సమావేశానికి ముఖ్యమంత్రి అధ్యక్షత వహిస్తూ ఈ విషయాన్ని వివరించారు.

భూసంస్కరణ, చెట్లను నాటడం భూదాన—గ్రామదాన ఉద్యమాల్లో ముఖ్యోద్దేశాలు అని చెబుతూ ఒకప్పటి తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమాన్ని దృష్టికి తెచ్చారు: భూస్వాములనుంచి మిగులు భూమి బలవంతంగా తీసుకుని పేదలకు పంచిన సంఘటనలు ఆ ఉద్యమంలో చోటు చేసుకున్నాయి. కాని, హింసాకాండను ప్రజలు భరించుకోలేక పోయారు. ఈ దేశంలో బుద్ధుడు జైనుడు లాంటి మహాపురుషులు జన్మించినప్పుడే శాంతి ఉద్భవించింది. ఈ శాంతిలోనుంచి పుట్టినదే భూదాన ఉద్యమం ఉద్యమాన్ని విజయవంతం చెయ్యడంలో వ్యక్తిగతమైన కక్షలు కారుణ్యాలు అడ్డురాకూడదు. అంతా స్వచ్ఛందంగా పనిచెయ్యాలి. లక్ష్యాన్ని సాధించాలి.

కేంద్ర—రాష్ట్ర ప్రభుత్వాలు మిగులు భూమిని సేకరించి పేదలకు పంచడంలో ముమ్మరమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నది. దేశంలో పేదరికం సమసిపోడానికి నిరంతరం కృషిచేస్తున్నది. ధనిక వర్గానికి—దరిద్రులకు మధ్య వారధి నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నది.

భూదాన ఉద్యమం ఆంధ్రప్రదేశ్‌లోనే ఆరంభమైంది. రజతోత్సవాల సందర్భంగా ఈ ఉద్యమం గ్రామగ్రామాలకు ప్రాకి ప్రజలను ప్రభావితుల్ని చేసింది—అని ఆయన కార్యకర్తలను అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ముగింపు ఉపన్యాసం ఇస్తూ—అహింసాయుతంగా కొన్ని వేల ఎకరాల భూమిని సేకరించి నిరుపేదలకు పంచుతున్న సర్వోదయ సిద్ధాంతాలు చాలా పవిత్రమైనవి. భూదాన ఉద్యమం విజయవంతం కావడానికి ప్రజలంతా తోడ్పడాలి.

'భూ సమస్య దేశంలో గొప్ప సమస్య. ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక ఉద్యమం నిర్వహించడం చాలా పవిత్రమైన కార్యం. ప్రజల ఆలోచన సరళిలో మార్పును తెచ్చి దేశాన్ని అభ్యుదయ మార్గం వైపు పయనింపచేసే ఇటువంటి ఉద్యమాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనాలి—అని అన్నారు.

శ్రీ వేంకటేశ్వర ఉన్నతపాఠశాల ఆవరణలో ఈసభ జరిగింది. ఇక్కడ ఏర్పాటు చేసిన గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనకు కూడా గవర్నరు ప్రారంభోత్సవం చేశారు.

భూదాన జ్యోతితో పాదయాత్ర చేసిన శ్రీయుతులు మాణిక్యరావు, టంకాల కన్నునాయుడు, సి. హెచ్. కనకయ్య శాస్త్రి లను సర్వోదయనాయకుడు శ్రీ ప్రభాకర్‌జీ సభకు పరిచయంచేశారు.

ఈ ఉద్యమ ఆరంభంలో ప్రప్రథమంగా భూదానం చేసిన శ్రీ రామచంద్రారెడ్డిని ఈ సందర్భంగా సన్మానించారు.

భూదాన యజ్ఞమండలి ఉపాధ్యక్షుడు శ్రీ మాణిక్యరావు ప్రసంగిస్తూ—భూదాన ఉద్యమంద్వారా 462 ఎకరాల భూమిని సేకరించినట్టు తెలియపరిచారు.

సభ ఆరంభంలో భూదాన యజ్ఞమండలి చైర్మన్ శ్రీ సి. వి. చారి స్వాగతం చెప్పారు.

జలాధారాలకు జాతీయ విధానం

కలకత్తా, ఏప్రిల్ 19: దేశంలో లభించే జలాధారాల వినియోగానికి జాతీయ విధానం రూపొందించి, సముచిత నిర్ణయం చేసేందుకు ఒక ఎపెక్స్ సంస్థ ఏర్పాటు ఇరిగేషన్ కమిషన్ ఆలోచనలో కలదని కేంద్ర జలశక్తి సంఘం చెయిర్మన్ శ్రీ సైఫుద్దీన్ సోజ్ తెలిపారు. "జలాధారాల అభివృద్ధి" గురించి జరిగిన సదస్సుకు సమర్పించిన పత్రంలో పేర్కొన్నారు. ఈ ఎపెక్స్ సంస్థ నదీ ప్రాంతాల సంఘం పనిచేసే తీరుకు నిరంతరం కనిపెట్టి ఉండాలని, అంతర్—రాష్ట్ర నదుల సమస్యలను గమనిస్తూ వుండాలని ఇరిగేషన్ ప్రాజెక్టులను రూపొందించి ఉన్నత జాతీయ ప్రయోజనాల కనుగుణంగా వాటిని అమలు చేయించాలని సూచించారు.

జాతీయ జలాధారాల మండలిని ఇరిగేషన్ కమిషన్ సిఫార్సు మేరకు ఏర్పాటు చేయాలని, అది దేశం మొత్తానికి సమిష్టి నదులు, నదీ లోయలు గురించి ఒకే ఆర్థిక, సాంకేతిక, ద్రవ్య విధానాన్ని రూపొందించాలని చెప్పారు. నదీలోయ ప్రాజెక్టులు మంజూరు చేసే టప్పుడు ఖర్చులు, లాభాలు గురించి పరిశీలన చేయడానికి కొన్ని సూత్రాలను అది రూపొందించవలసి వుంటుందన్నారు.

ఆర్యభట ప్రథమ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 : ఆర్యభట తొలి జన్మదినోత్సవ సందర్భంగా 'అంతరిక్ష రంగంలో భారత్' అనే పుస్తకాన్ని కేంద్ర సమాచార, ప్రసారశాఖమంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌కు బహూకరించారు. స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ స్మృతికి అంకితం చేయబడిన ఈ గ్రంథాన్ని రాష్ట్రపతి సీనియర్లు, దీనిని అన్ని ప్రాంతీయ భాషలలోకి అనువదించాలని సూచించారు.

రష్యాలో ప్రస్తుతం చర్చలు సాగిస్తున్న భారత్, రష్యన్ వైజ్ఞానిక శాస్త్రవేత్తలు కూడా నేడు ఆర్యభట జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు.

శ్రీమతి లక్ష్మీరఘురామ్‌ను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ యీ 17 న హైదరాబాద్‌లోని ఆంధ్ర సారస్వత పరిషత్‌హాలులో సన్మానించింది. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

కండక్టరు వుంటే తిరుమల బస్సు ప్రమాదం తప్పేదా?

(స్వకీయ విలేఖరి)

తిరుమల, ఏప్రిల్ 19: బస్సులో కండక్టరు వుండివుంటే ఇక్కడ ఘాట్‌రోడ్డుపై ప్రమాదం తప్పివుండేదని ప్రయాణికులు చాలామంది అభిప్రాయపడుతున్నారు.

బస్సులు మధ్యలో ఎక్కడా ఆగకుండా తిరుపతిలో బయలుదేరి సరాసరి తిరుమల నెత్తాయిగనక కండక్టర్ల అవసరం వుండదని రోడ్డు రవాణా సంస్థ వారిని తొలగించింది.

ఈ బస్సులో కండక్టరు వున్నట్లయితే డ్రయివరు సీట్లో నుంచి కదలకుండా రెడియేటర్లో నీళ్ల వ్యవహారం కండక్టరుకు అప్పగించి వుండేవాడని, ప్రమాదం తప్పి వుండేదని ప్రయాణికులు ఈ విలేఖరితో చెప్పారు.

ప్రమాదంలో మరణించిన వారు మొత్తం 10 మంది లెక్కకు తేలారు. మరణించిన వారిలో ఒక్క స్త్రీని మాత్రమే గుర్తుపట్ట గలిగారు. ఆమె పేరు శ్రీమతి గంగమ్మ. వెంగమరాజుకు చెందిన శ్రీ జకరధ అనే అతని భార్య. గాయపడిన వారిని మృత కళేబరాల వద్దకు తీసుకువెళ్లి వారిని గుర్తు పట్టేందే ప్రయత్నాలు పోలీసులు చేస్తున్నారు.

బస్సులో మొత్తం 34 మంది వెళ్లవారు, ముగ్గురు పిల్లలు వున్నారని తెలిసింది. వెళ్లవాళ్లలో ఇద్దరు మాత్రమే ప్రమాదం నుంచి బయటపడ్డారు. వారిద్దరూ బస్సు దొర్లిపోటంతో బయటికి పురికి ప్రాణాలు రక్షించుకున్నట్లుగా తెలుస్తున్నది. అందులో ఒకతని పేరు శ్రీ వెంకటేష్. మరొకతని పేరు సత్యనారాయణ.

ఈ ఇద్దరిలోను ఒకరు తిరుమలకు నడచి వెళ్లి శ్రీ వేంకటేశ్వరస్వామి స్వామిదర్శనం చేసుకుని తిరుపతి చేరుకున్నట్లు తెలిసింది.

గాయపడిన 25 మందిలోను ఇద్దరి పరిస్థితి తీవ్రంగా వుంది. మరణించినవారిలో ఇద్దరు స్త్రీలు.

గాయపడిన వారిపేర్లు: శ్రీ కె. వి. శేషగిరిరావు (వయస్సు 30) పి. గో. జిల్లా, శ్రీ బండి సుబ్రహ్మణ్యం (30) తిరుపతి, శ్రీ సింగదెర్ల, సరసారెడ్డి (20) కడప, శ్రీ అనెపెట్ట సీతారాం (23) తుంగూరు, శ్రీ పట్టం లక్ష్మణ్ణు (50) నెల్లూరు, శ్రీ పూలోరు సుబ్రహ్మణ్య రెడ్డి (39) తిరుత్తణి, కుమారి లక్ష్మమ్మ (11) తూ. గో. జిల్లా, శ్రీమతి సావిత్రి (40) కాకినాడ, శ్రీమతి సరోజమ్మ (30) కుంచం, శ్రీమతి రాదాడి చిన్నమ్మ (40) కాకినాడ, శ్రీమతి పూడూరు సరోజమ్మ (25) తిరుత్తణి, శ్రీ సూరి రాజు (20) నెల్లూరు, శ్రీ ఎస్. పుల్లారావు (23) చింతలపూడి, శ్రీ జకరధ (26) బెంగుళూరు, శ్రీ కన్నుపు మొదలియార్ (50) డి. ఆర్. ఎల్. పర్వతం (కిరాణాపర్ (20) తిరువత్తి, కాకినాడకు చెందిన శ్రీ అల్లాడి నరసింహారావు ఎనిమిదిమంది కుటుంబం కూడా గాయపడిన వారిలో వున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రమాదానికి గురి అయిన వారిని ఆస్పత్రిలో పరామర్శించి సానుభూతి వెల్లడించారు.

పత్రికా విలేఖరులు ప్రమాద స్థలానికి వెళ్లి ఆ ప్రదేశాన్ని పరిశీలించి చూశారు. అక్కడ కొన్ని ప్రాంతాలలో రక్తం గుమ్మరించినట్టుగా కనిపించింది. బస్సు భాగాలు చిందరవందరగా పడివున్నాయి. బస్సుపూర్తిగా లోయ అడుగు భాగం వరకు దొర్లిపోయినట్టు ఆనవాళ్లు తెలుస్తున్నాయి. దొర్లిపోయినప్పుడు చెట్లు చేమలు విరిగిపోయినట్టు, పడిగిపోయినట్టు స్పష్టంగా తెలుస్తున్నది. బస్సు అలా దొర్లిపోతున్నప్పుడు అందులో ప్రయాణికులు భయంతో ఎంతగా తల్లడిల్లి పోయి వుంటారో తలచుకుంటేనే వొళ్లు జలదరిస్తుంది. ఈ ప్రమాదం దర్యాప్తుకు చంద్రగిరి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఆర్. ఎమ్. శ్రీరామమూర్తిని నియోగించారు. ప్రమాదానికి కారణాలు ఏమిటి? అందుకు బాధ్యులు ఎవరు? ఎవరిమీద చర్యతీసుకోవాలి? ఇకముందు ఇటువంటి ప్రమాదాలను ఎలా నివారించ వచ్చును? అనే విషయంపై ఆయన రిపోర్టు సమర్పిస్తారు.

మరణించినవారిలో అందుగురిని గుర్తుపట్టినట్టు తాజావార్తల ద్వారా తెలుస్తున్నది. వారి వివరాలు : ఏరయ్య అనే 70 ఏళ్ల హరిజనుడు, అతని భార్య (60 ఏళ్లు) శ్రీధరరావు చెట్టి భార్య శ్రీమతి గంగమ్మ (20 ఏళ్లు), కడపు జిల్లా వైదుకూరు తాలూకాలో లోయర్ డివిజన్ గుమస్తాగా పనిచేస్తున్న శ్రీ ఇ. సి. వోబులరెడ్డి (35 ఏళ్లు (కడపు జిల్లాకు చెందిన శ్రీ మిట్టా నాగేశ్వరరావు (25 ఏళ్లు).

పోచంపాడు ప్రాజెక్టుకు దర్యాప్తు మండలం

వరంగల్, ఏప్రిల్ 19: సమగ్ర పోచంపాడు ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి, అంతర రాష్ట్ర జాయింట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి దర్యాప్తు ఒకేసారిగానే ఒక "దర్యాప్తు మండలం" ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తన మంజూరును తెలియజేసింది.

ఈ సూతన మండలం ప్రధాన కార్యాలయం వరంగల్‌లో వుంటుంది.

సూపరింటెండింగ్ ఇంజనీరు అధ్యక్షుడుగా ఈ మండలంలో నాలుగు డివిజన్లు వుంటాయి. ఒక్కొక్క డివిజన్ ఒక్కొక్క ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అధ్యక్షులలో ఉంటుంది. రెండు డివిజన్ల ప్రధాన కార్యాలయాలు వరంగల్‌లోను, తక్కిన రెండిటిలో ఒకటి ప్రధాన కార్యాలయం నల్గొండ జిల్లా, సూర్యాపేటలోను, మరొక డివిజన్ ప్రధాన కార్యాలయం పోచంపాడు డాం సైట్ దగ్గర ఉంటాయి.

సమగ్ర పోచంపాడు ప్రాజెక్టుకు సంబంధించి దర్యాప్తు జరిపేందుకు, వెండి ప్రాజెక్టు, నెల్‌గంగ ప్రాజెక్టు, ప్రణహిత ప్రాజెక్టు, ఇచ్చంపల్లి ప్రాజెక్టులకంటే అంతరాష్ట్ర సమస్యే ప్రాజెక్టుల ప్రతిపాదనలను ఖరారు చేసేందుకు అవసరమైన సిబ్బందిని కూడా ప్రభుత్వం మంజూరు చేసింది.

ప్రధానమంత్రి వాహ్యాళి

సిమ్లా, ఏప్రిల్ 19: ఇక్కడ విశ్రాంతి తీసుకుంటున్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి న్యూఢిల్లీనుంచి వస్తున్న ఆఫీసు ఫైళ్లను చూసుకుంటున్నారు.

తాను మరికాసు చేసిన 'రిట్రీట్' భవనం చుట్టూ ఆమె వాహ్యాళి వెళ్లినట్టారు.

వాతావరణం

హైదరాబాదు, ఏప్రిల్ 19:— జంటనగరాల వాతావరణం నిన్న ఈవిధంగా వుంది.

గరిష్ఠ ఉష్ణోగ్రత	39	సెం.
కనిష్ఠ	26	సెం.
గాలిలో తేమ	21	శాతం.

సింథెటిక్ డ్రగ్స్ విస్తరణతో ఔషధాలలో స్వయంసమృద్ధి

హైదరాబాద్, ఏప్రిల్ 19: హైదరాబాద్‌లోని సింథెటిక్ డ్రగ్స్ కర్మాగారం విస్తరణ కార్యక్రమం రెండు సంవత్సరాలలో పూర్తి కాగలదనుకుంటున్నారనీ ఇరిపూర్తి అయినప్పుడు ప్రాణ రక్షణ చేయాల్సిన ప్రధానమైన ఔషధాలు సెప్సిలిన్ ఉత్పత్తిలో భారత్ స్వయం సమృద్ధం కాగలదని కేంద్ర పెట్రోలు రసాయనిక పదార్థాలమంత్రి శ్రీ పి. సి. సేథ్ నేడిక్కడ ఇక్కడ వారిలో అన్నారు. ఈ విస్తరణ కార్యక్రమానికి రు. 21 కోట్లు ఖర్చు కాగలదు. విస్తరణ కార్యక్రమం అనుకున్న సమయంలో ముందుకు పోగలుగుతుందని ఆయన చెప్పారు.

1966 లో రష్యా సహకారంతో నెలకొల్పబడిన ఈ సంస్థ ఉత్పత్తి ఆరేళ్లలో 851 టన్నులు. రు. 4 కోట్ల ఖర్చులో పెంచే నేను వెల్లడించారు.

పూనేలో 53 మంది జూదగాండ్ల అరెస్టు

పూనా, ఏప్రిల్ 19: పూనా పట్టణం జోన్నపురి ప్రాంతంలో నెమ్మదిగా అలజడి భవనంపై అర్ధరాత్రి దాటే వేళ జరిపిన హఠాత్తు దాడిలో 53 మందిని అరెస్టు చేశారు. వారిలో కొన్నిచోట్ల పట్టుబడ్డారు. వారి నుంచి రు. 5470 లోపం స్వాధీనం చేసుకున్నారు. వారిలో పలువురు స్త్రీలు కూడా వున్నారు. వారిని జూదం నేరాలకు పాల్పడినందుకు పోలీసులు అరెస్టు చేసినట్టు పోలీసు కమిషనర్ శ్రీ శంకర్‌రావు పత్రికలకు తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన ఒక పోలీసు అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక బృందం ఈ దాడి చేసిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారి పేరు శ్రీ ఎ. ఎస్. ఎస్. ఎస్

గంటల పంచాంగం

శ్రీ నలనామ సం. చైత్ర బహుళ సప్తమి
1976 ఏప్రిల్ 20 మంగళవారం
బహుళ సప్తమి రా. 12—41 పూర్వా షాఢ సా. 4—12 వర్జ్యం రా. 12—27 ల 2—06 కు.
1976 ఏప్రిల్ 21 బుధవారం
బహుళ అష్టమి రా.12—59ఉత్త రాషాఢ సా. 4—54 వర్జ్యం రా. 9—8 ల 10—50 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరు లేయని యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ నలనామ సం. చైత్ర బహుళ సప్తమి మంగళవారం

సైట్ ద్వారా హాజరు అభివృద్ధి

ఉపగ్రహాంధ్వారా టి. వి. సెట్లు విద్యాబోధనకు చక్కటి సాధనాలుగా ఉపయోగపడుతున్నాయి. అంతరిక్ష ప్రయోగాల ప్రయోజనాన్ని ప్రశ్నించేవారికి ఉపగ్రహాలు టెలివిషన్ ప్రసారాల విస్తరణకు తోడ్పడటం చక్కటి సమాధానం అవవచ్చు. పాశ్చాత్య దేశాలలో టెలివిషన్ ప్రభావంమీద చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. మేధావి వర్గాలలో కొందరు దీనిపట్ల నిరసన చూపుతున్నారు. చిన్నపిల్లల చదువులకి ఈ ప్రచార సాధనం అడ్డుపడుతోందన్న భావం ఆ దేశాలలో తరుచు వ్యక్తం అవుతూ ఉంటుంది. భారతదేశంలోని పరిస్థితి తీసుకొనాలి. దీనికి బాగా వేరుగా ఉందనే అనాలి. ఇక్కడ టెలివిషన్ వాడకం చాలా చిన్న ఎత్తున జరుగుతోంది. పెద్ద నగరాలలో దీనిని చూసేవారు కూడా ఎక్కువగా మధ్యతరగతి కన్నా పయినారేనని అంగీకరించాలి. ప్రభుత్వంయొక్క ప్రచార సంస్థల ప్రసారాలు ఈ విధంగా ఢిల్లీ, బొంబాయి, మదరాసు, కలకత్తాలలో కొందరికి మాత్రమే అందుబాటులో ఉండగా విదేశాల కొన్నిటి వలన అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడిన ఉపగ్రహాల భారతదేశంలోని చిన్న గ్రామాలలోని వారికి ఉపయోగకరంగా ఉంటున్నాయి. ప్రస్తుతానికి ఈ సైట్ ఉపగ్రహం ప్రసారాలు ప్రాథమిక విద్యార్థులకి తోడ్పడేట్లుగా ఉన్నాయి. ఈ ప్రసారాల కార్యక్రమాలు ప్రాథమిక పాఠశాలలోని హాజరును నూరుశాతం పెంచినట్లు "దూరదర్శన్" యొక్క కొత్త డైరెక్టరు శ్రీ పి. వి. కృష్ణమూర్తి వెల్లడించారు. సైట్ కార్యక్రమాలని చూసిన పిల్లలలో విద్యాసక్తి పెరుగుతోందని ఆయన సూచిస్తున్నారు. ఈ కార్యక్రమాలకి సంబంధించిన శిక్షణ 24,000 మంది టీచరులకి లభించినదని ఆయన ప్రకటించారు. మరొక 96,000 మందికి శిక్షణ ఇవ్వబడుతుందిట. అయితే, దేశంలో 12,00,000 మంది ప్రాథమికోపాధ్యాయులు ఉన్నారుట. వీరందరికీ శిక్షణ లభించటం కష్టం. సైట్ కార్యక్రమాలు కూడా దేశం మొత్తంమీద ప్రదర్శింపబడటం లేదు. కనీసం ఒక రాష్ట్రంలో వెలువడిన కొన్ని ఫిర్యాదులని బట్టి టెలివిషన్ సెట్లు చెడిపోకుండా చూసే బాధ్యతని గ్రామాలలోవారు పూర్తిగా స్వీకరించినట్లు కనిపించదు. టెలివిషన్ వంటి శక్తివంతమైన ప్రచారసాధనం సద్వినియోగం కాకపోయినట్లయితే లేత వయస్సులో ఉన్నవారు చెడుప్రభావాలకి గురికావచ్చు. ఈ ప్రమాదం సంభవించకుండా ఉండటానికి అధికారులు తగిన జాగ్రత్తలు

భారత్ ఒలింపిక్ హాకీజట్టుకు అజిత్‌పాల్ సింగ్ నాయకత్వం

కాళేశ్వరక్షేత్ర జీర్ణోద్ధరణకు భక్తుల విరాళాలు

హైదరాబాదు, ఏప్రి. 19: శ్రీ కాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణ నిధికిగాను 'ఆంధ్రపత్రిక కార్యాలయానికి వారం అందిన మరి కొన్ని విరాళాల వివరం క్రింద ప్రచురిస్తున్నాం:—

ప్రారంభ నిల్వ రు. 21031—25

1. శ్రీ శివలెంక రాధాకృష్ణ అండ్ శ్రీమతి రాజేశ్వరి హైదరాబాద్ 1116-00
2. శ్రీ కొత్త రఘురామయ్య పార్లమెంటరీ వ్యవహారాలు, గృహ నిర్మాణశాఖ కేంద్ర మంత్రి న్యూఢిల్లీ. 1116—00
3. శ్రీ రామాంజనేయ రేడింగ్ కంపెనీ యమ్మిగనూరు 11—00
4. డాక్టరు ఎం. సి. నరసింహులు బెంగుళూరు. 11—00
5. శ్రీ కొట్ల సురేంద్రనాథ్ కోల్హాపూర్ 11—00

23296—25

విజయవాడలో

ప్రారంభ నిల్వ రు. 2375—15

1. శ్రీ కట్టమూరి వెంకట రామయ్య నెల్లూరు 11—00
2. శ్రీ కె. శివశంకర్ శాస్త్రి శ్రీ శైలం డామ్ తూర్పు 17—00
3. శ్రీ బరటం. ఆంజనేయులు శ్రీకాకుళం 20—00
4. విజయలక్ష్మీ ఫ్యాన్సీ జనరల్ స్టోర్సు పిడుగురాళ్ల 11—00
5. శ్రీ కోటం రాజు శ్రీకృష్ణ మూర్తి తెనాలి. 11—00
6. శ్రీ ఎస్. మాధవకుమార్ కాకినాడ 10—00
7. శ్రీ విజ్జి అప్పారావు కాకినాడ 10—00
8. శ్రీ ఎప్పికోటి కోటేశ్వర రావు కాకినాడ 11—00
9. శ్రీ ఆర్. కృష్ణారావు కాకినాడ 10—00

చిల్లర వసూళ్లు 16—00

2502—15

పాటియాలా, ఏప్రిల్ 19: మాంట్రియల్‌లో జరుగబోయే ఒలింపిక్స్ హాకీ పోటీలలో పాలొనే భారత జట్టుకు సెంటర్ హాఫ్ ఆటగాడు శ్రీ అజిత్‌పాల్‌సింగ్ తిరిగి నాయకునిగా భారత హాకీ సమాఖ్య ప్రకటించింది.

కౌలాలంపూర్‌లో లోగడ జరిగిన మూడవ ప్రపంచ హాకీపోటీలో ఘన విజయం సాధించిన భారత జట్టుకు శ్రీ అజిత్‌పాల్ సారథ్యం వహించి వున్నాడు. శ్రీ అజిత్ పాల్ భారత ఒలింపిక్ జట్టుకు నాయకత్వం వహించటం వరుసగా ఇది మూడవసారి. జట్టు తుది ఎంపిక నిమిత్తమై 3 గంటలు సేపు జాతీయ క్రీడా మండలిలో చర్చలు జరిపింది. ఈ జట్టులో మొత్తం 618 మంది క్రీడాకారులు బృందాన్ని భారత హాకీ సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. డేవిడ్ ప్రకటించారు.

క్రీడాకారుల పేర్లు: (గోల్‌కీపర్లు): ఆశోక్ దివాన్ (రైల్వేస్), బి. చౌబి (బెంగాల్), ఫుల్‌బాక్‌లు: అస్లామ్ షేర్‌ఖాన్ (ఇండియన్ ఎయిర్ లైన్స్) సూర్జిత్‌సింగ్ (రైల్వేస్), ఎం. కిండో (రైల్వేస్), హాఫ్ బాక్‌లు: సీరేందర్‌సింగ్, (రైల్వేస్) అజిత్ పాల్‌సింగ్ (కస్టమ్స్, బి. ఎస్. ఎఫ్), మొహబూబ్‌ఖాన్ (ఇండియన్ ఎయిర్‌లైన్స్), భాస్కరన్ (రైల్వేస్), మొహిందర్ సింగ్ (పంజాబ్),

ఫార్వర్డ్స్: వి. జె. ఫిలిప్స్ (రైల్వేస్), అశోక్ కుమార్ (ఇండియన్ ఎయిర్‌లైన్స్) అజిత్ సింగ్ (రైల్వేస్), బి. పి. గోవిందా (కైస్—కస్టమ్స్, ఇండియన్ ఎయిర్ లైన్స్) హర్‌చరన్‌సింగ్ (సర్వీసెస్), ప్రభాకరన్ (రైల్వేస్) చాంబాసింగ్ (రైల్వేస్), సయ్యద్ అలీ (ఉత్తర ప్రదేశ్)

స్టాండ్—బైస్: గోల్‌కీపర్: ఇస్రాం జెజు (బొంబాయి), ఫుల్‌బాక్: బల్జిత్‌సింగ్ (పంజాబ్) హాఫ్‌బాక్: భరత్‌చోప్రా (బెంగాల్), ఫార్వర్డ్స్: కాజీ (బొంబాయి), సుక్జీర్‌సింగ్ గారెయిల్ (పంజాబ్), ఖుర్షిద్ అలీ (భోపాల్), చర్మాణా (సర్వీసెస్).

భారతజట్టు జూన్ 2న ఢిల్లీ నుండి బయలు దేరి పారిస్ చేరుకుంటుంది. ఫ్రాన్స్, బెల్జియం, స్పెయిన్ దేశాలలో ఆడుతుంది.

బార్ 8 వికెట్లకు 306

కింగ్‌స్టన్ (జమైకా), ఏప్రిల్ 19: వెస్టిండీస్—జమైకా జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ టెస్టులో నిన్న మూడవ రోజున ఆట ముగిసే వేళకు జమైకా జట్టు వికెట్ నష్టమూకుండా 102 పరుగులు తీసింది.

మొన్న 3 వికెట్లకు 157 పరుగులతో వున్న వెస్టిండీస్ జట్టు నిన్న 8 వికెట్లకు 306 పరుగులు తీసి డిక్లేర్ చేసింది.

రామాయణ, భారతాలను నిందించకతప్పదా?

నాస్తికత భారత దేశానికి క్రొత్త గాదు. ప్రతిదానికీ వ్యతిరేకవాదం ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. వ్యతిరేకవాదాన్ని అణచి వేయాల్సిన అవసరం లేదు. అధిక సంఖ్యాకులు మన్నించే విషయాలను అల్ప సంఖ్యాకులైన వ్యక్తులు కొందరు దుమ్మెత్తి పోయడం ఈ ప్రజాస్వామిక యుగంలో ధర్మం గాదు. ప్రస్తుతం మన ప్రభుత్వం కూడా ఇదే చెబుతోంది. కానీ దురదృష్టవశాత్తూ, కొందరు వ్యక్తులు అధిక సంఖ్యాకులైన భారతీయుల్ని పెక్కు విధాల బాధపెడుతున్నారు. ఎందరో నమ్ముతున్న పూజిస్తున్న రామాయణ భారతాలను కించపరుస్తూ వ్రాస్తున్నారు, ఉపన్యసిస్తున్నారు, లగంబెడుతున్నారు. విగ్రహాలపై ఉమ్మి వేసి చెప్పులతో కొడుతున్నారు, జ్ఞానం ఉన్న మనుషులు చేయకూడని పనులన్నీ చేస్తున్నారు.

రామాయణ, భారతాలను నమ్మకపోవడం తప్పుకాదు. తమ ఉద్దేశాలను ప్రచారం చేసుకోవడం అంటకంటే తప్పుకాదు. కానీ వచ్చిన చిక్కుల్లా వాళ్ళు అడుగుపెడుతున్న పద్ధతుల్లోనే ఉంది. వాళ్ల పద్ధతులన్నీ హింసాత్మకంగా ఉంటున్నాయి. ఆస్తికుల హృదయాలు మర్మాలను చిత్రహింసలు పాలు చేసే భయంకర హింసావాదం వీళ్లది.

భారత దేశానికి గర్వకారణమైనవి రామాయణ భారతాలు. అవి నిజంగా జరిగాయో లేదో అనేవిషయం ఆస్తికులకవసరం లేదు. వాళ్లు వాటిని నమ్ముతారు. పూజిస్తారు. క్రియస్తవులు బైబిల్‌ను, మహమ్మదీయులు కొరాన్‌ను నమ్మినట్లే, పూజించినట్లే భారతీయులు తమ పవిత్ర గ్రంథాలను భావిస్తారు. మనది ప్రజాస్వామ్య దేశం. అన్ని మతాలకూ, నమ్మకాలకూ ఇక్కడి రక్షణ ఉన్నది. ఎవరూ ఏ మత గ్రంథాలనూ అవమానించడానికి వీలు లేదిక్కడ. పైపెచ్చు ఇరవై మత గ్రంథాలను కూడా చదవాలనీ, సహృదయతతో అర్థంచేసుకోవాలని మహాత్మా గాంధి మొదలైన పెద్దలు మనకు ప్రబోధించారు. భారతీయులలాగే ప్రవర్తిస్తున్నారు కూడా! కొందరు ఏ మత గ్రంథాన్నీ పట్టించుకోరు. ఒక వేళ పట్టించుకుంటే వీళ్లెంత వరకూ గౌరవిస్తారు. ఎక్కడ రామాయణ భారతాలను తప్పు!

ప్రపంచమంతా ప్రజంసిస్తున్న రామాయణ, భారతాలను భారతీయుల్లోనే కొందరు విమర్శ పేరుతో కించపరుస్తున్నారు. ఈ విమర్శకులు అనామకులుగాదు, సమిధిలాని వాళ్ళూ గాదు. ఏదో తమకు ప్రయోజనం లేందే ఇలా చేయరనే చెయరు!

హేతువాదం

ఈ విమర్శలో హేతువాదానికి పాత్ర లేశ పోలేదు. హేతువాదం క్రొత్తదిగాదు. హేతువాదం సర్వజనులకూ అనందాన్నీ శాంతినీ ప్రసాదించలేదనడం స్పష్టమే! అటువంటప్పుడు ఎందరకో మానసిక సందాన్నీ, శాంతినీ ప్రసాదిస్తున్న రామాయణ భారతాలను నిందించడానికి కంకణం కట్టుకోవడం ఎంత పొరపాటు! కాలం

పీయస్సార్

పరీక్షకు తట్టుకొని నిలబడిన మన ఇతిహాసాలను అవహేళనం చేయడం చేసే బదులు ఆత్మ పరీక్ష చేసుకోవడం మేలు 'రామాయణం రంకు, భారతం బొంకు అని చప్పరించే బదులుగా రామాయణ రహస్యాలనూ, భారత భవ్యగుణాలనూ పెద్దల వలన తెలుసుకోవడం బుద్ధిమంతుల లక్షణం.

తమిళనాడులో కీ. శే. రామస్వామి నాయకర్ వర్గం వారు చేసిన గొడవ అంతా ఇంతా కాదు. భారతదేశంలో ఉన్న ఒక పెద్ద మతాన్ని అలా అవమానిస్తున్న ఆ పెద్దమనుషుల్ని హిందువులు కాబట్టి పూరికే వదిలేశారు. హిందువులకు అనాదిగా ఇది అలవాటే! హేతువాదం పేరిట ఈ మధ్య వీళ్లు చేస్తున్న గొడవ పూర్తిగా సొంతం గాదు. చాలా విషయాల్లోలాగానే బెంగాల్ నుంచి దిగుమతి అయింది. మైకేల్ మధుసూదన దత్తు మొదలైన వాళ్లు అక్కడి ప్రారంభించిన తరువాతనక్కడ నీళ్లన్నీ ఉద్రేకం వచ్చింది.

హేతువాదం ప్రపంచానికి, ఇతిహాసాలు నిందించడానికి ఎక్కడ సంబంధం లేదు. మత గ్రంథాలనూ, మహా పురుషులనూ నిందించ కుండా ప్రచారం సాగించుకుంటే హేతువాదులు ఎక్కువ సానుభూతిని పొందగల్గుతారు.

క్రొత్త సంచలనం

ఈ మధ్య తెలుగులో రామాయణాన్ని ఘోరంగా అవమానిస్తూ లావులావు పుస్తకాలు వెలువడుతున్నాయి. కొంత మంది యువకుల్లో ఇవి తీవ్ర సంచలనాన్ని కల్గించిన మాట వాస్తవం! అసలు ఆ రచనల ఉద్దేశమే సంచలనం కల్గించడం. ఇంకా చెప్పాలంటే ఆధునిక రచయితల లక్షణమే అది. రామాయణ భారతాలను తక్కువ జేసి మాట్లాడటం అభ్యుదయ లక్షణమైనప్పుడు. వాటివంటి పోర్నోగ్రఫీ చదవడం ఫాదనం - కొందరు 'సూతయుగాలు, మనుషుల దృష్టిలో'

ఇప్పుడు దేశంలో మనకెన్నో ప్రధాన సమస్యలున్నాయి. వాటన్నిటినీ వదిలేసి మన రచయితలు రాముడికి సీత ఏమవుతుంది?' మొదలైన సమస్యల మీద సుదీర్ఘమైన వ్యాసాలు రాస్తున్నారు. 'గాడిదలాగా అంటే, కుండబద్దలుకొట్టే ఎలాగో అలాగా ప్రవేద్దులవుతారు' 'కొందరు' అని సంస్కృతంలో ఒక సామెత వుంది.

"రామణ్ణి పనికిరాని వాడిలాగా వర్ణించే, ధర్మరాజును ఉత్త చెత్త వెధవలాగా నిరూపించే" ప్రవేద్దులవుతున్నారప్పుడు మనవాళ్ళు.

భారతీయ ధర్మాలకు పట్టుకొమ్మలూ, హిందూజాతీయులకు పరమ పవిత్రాలు అయిన భారత రామాయణాలకు కనకలోగాని, ఉపన్యాసాలలో గాని నిందించడం శిక్షార్హమైన నేరంగా ప్రభుత్వం ప్రకటించవలసిందిగా అభ్యర్థిస్తున్నాను. లోగడే అటువంటి నిర్ణయం వుంటే దాన్ని ఆచరణలో పెట్టవలసిందిగా కోరుతున్నాను.

భిక్షకుల సమస్య

ఆర్యా, ఈమధ్య దిన పత్రికలలో భిక్షకుల సమస్యలను గురించి, వారి గురించి ప్రభుత్వమువారు శ్రద్ధతీసుకోవున్నట్టు తెలియుచున్నది.

ప్రస్తుతము ఈ లేఖను వ్రాయడానికి కారణము నేనూ వృత్తిరీత్యా భిక్షకుని కావడమే. దేశంలో భిక్షమెత్తుకునే వారుండ కూడదనే సదాభిప్రాయముతో ప్రభుత్వము వారు "డిస్ కరేజి బెగ్గర్స్" అనే ఆంగ్ల వాక్యాన్ని ప్రచారంలోకి తెచ్చి వుంచారు. కాని కేవలం శాసనం ద్వారా, వాక్యాలను ప్రచారంలోకి తెచ్చినంత మాత్రాన భిక్షాటనను నివారించ లేరు.

బలవంతులైనా ఈ వృత్తికి స్వస్తి చెప్పించాలంటే వృద్ధులు, ఆశక్తులు, వికలాంగులైన భిక్షకులకు భిక్షక శరణాలయాలను నిర్మించి, వారి పోషణ భారాన్ని మొత్తం ప్రభుత్వమే భరించాలి. ఇక శక్తి సామర్థ్యాలు వుండి కూడ కుల వృత్తిగా ఈ భిక్షాటనను కొనసాగిస్తున్న వారికి ఇతర జీవనోపాధి మార్గాలను చూపించడము (వారి వారి అర్హతకు సరిపోయే విధంగా) ద్వారానైనా బలవంతంగా ఈ వృత్తికి స్వస్తి చెప్పించవచ్చు ననిపించు చున్నది. మహారాష్ట్ర ప్రభుత్వం బొంబాయిలో ఇట్టి చర్యను గైకొన్నది. మన రాష్ట్రంలో కూడా పెద్ద చిన్న పట్టణాలలో ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించి త్వరగా అమలు సరచాలని రాష్ట్ర నాయకులైన ముఖ్యమంత్రి గారికి, గవర్నర్ గారికి, తదితర నాయకులందరికి పత్రికా ముఖంగా తెలియపరచుతున్నాను.

ప్రభుత్వమువారు ఆలోచించి ఈ భిక్షుకులను షెడ్యూల్డ్ కులాలు — షెడ్యూల్డ్ జాతులుగా ఉన్న సైరెంటులో చేరినట్లైనా చేర్చి ఉద్యోగ నిర్వాహ విషయకంగా వీరికి తోడ్పడాలని ప్రార్థన. ఎందుకంటే "జంగం" (వృత్తి రీత్యా భిక్షకులు) అని ప్రభుత్వము వారు ఉటారుచేసిన కులాల లిస్టులో స్పష్టంగా వ్రాసి యుంచి వీరిని బాక్‌వర్డ్ క్లాసులో వుంచారు. అంతేకాక "జంగం" కులములోని ముఖ్యతెగలైన శివ జంగం, గణాయతిజంగం అనే పేర్లను కులాల లిస్టులో వ్రాయించి వీరి కులాన్ని షెడ్యూల్డు కులాలలోనైన షెడ్యూల్డ్ తెగలోనైన చేర్చించి వీరికి విద్యారీత్యా ఉద్యోగరీత్యా మంచి అవకాశాలు కల్పించాలని పెద్దలకు మనవి చేయుచున్నాను.

శివజంగం శ్రీగిరి బలరాములు,
ఇంటి నెంబరు 46—199 బుధవార్ పేట, కర్నూలు.

బస్సులసంఖ్య పెంచాలి

ఆర్యా, కరీంనగర్ జిల్లాలో రైలు సౌకర్యం లోపించి ఉంది. బస్సులకి కొత్త మార్గాలు వెయ్యటం వలన పాత రూటులలోనివి తగ్గాయి! వాహనాల కొరత ఫలితంగా ఆలస్యాలు అధికం అవుతున్నాయి. బస్సులు ఆపే చోటు షెల్టరులు లేవు. ప్రయాణికులకి తాగే నీరు దొరకదు. ఎక్స్‌ప్రెస్ బస్సులు మంచివే నడుస్తున్నాయి కాని ఇవి మామూలు స్టేజీలలో ఆగవు. మామూలు బస్సులు బాగా ఉండవు. బస్సుల సంఖ్యని పెంచాలి.

వేముగంటి రాధా కిషన్‌రావు, మాజీ సర్పంచి, తాడికల్, (కరీంనగర్)

హైకోర్టు బెంచి

ఆర్యా, రాజధాని నగరమున నున్న హైకోర్టుకు వెళ్లవలసిన రాయలసీమ, కోస్తా ప్రాంతం వారు అధిక వ్యయ ప్రయాసలకు లోనగు చున్నారు. కాన హైకోర్టు ప్రాంతాలకు మధ్యగా సకల సౌకర్యములలో రాష్ట్రమందు రెండవ పెద్ద నగరముగా నున్న విజయవాడలో హైకోర్టు బెంచి ఏర్పరుచుట అవసరము.

సుంకర సూర్యనారాయణ, బి. యె, బి. యిడి., మాజీ అధ్యక్షుడు, కృష్ణా జిల్లా రైతు సంఘము, హెచ్ జి సభ్యుడు, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘము. పేడూరు.

కీ. శే. కాశీ కృష్ణాచార్యులుగారు

ఆర్యా, కళాప్రపూర్ణ, మహోపాధ్యాయ డాక్టరు కాశీ కృష్ణాచార్యుల గారి 'శతదినోత్సవం' యింతవరకు జరుపక పోవడం చాలా శోచనీయం. తెలుగులో శ్రీ చల్లపిల్ల వెంకటశాస్త్రి, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గార్లు ఎంతటి మహాపండితుల్లో డాక్టరు కాశీ కృష్ణాచార్యులుగారు సంస్కృతంలో అంతటి మహాపండితుడు. శ్రీ కాశీ కృష్ణాచార్యులు గారిని సంస్కృతంలో "కుంభాభ్ర సరస్వతి" అని పలువురు పురప్రముఖులు అంటారు. శ్రీ కృష్ణాచార్యులుగారు వ్రాసిన పుస్తకాలు నేటికీ జర్మనీ దేశంలో అమలులో ఉన్నాయి. ఒకసారి శ్రీ కాశీ కృష్ణాచార్యులు గారికి గొప్ప కనకాభిషేకం ఏర్పాటు చేయబడినది. ఈ సత్కారం గవర్నర్లు చేసిన శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు, శ్రీ బెజవాడ గోపాల రెడ్డి గారి అధ్యక్షములో జరిగింది. అప్పుడు కాశీ కృష్ణాచార్యులు గారికి బంగారు కిరీటంతో సత్కరించిరి. శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారు మన రాష్ట్ర ఆస్థాన కవిగా కూడా చేసారు. శ్రీ కాశీ కృష్ణాచార్యులు గారి స్వర్గస్థులైనమూరు 7 లేక 8 సంవత్సరములు దాటినది. మన రాష్ట్రంలో యిటువంటి మహా సంస్కృత పండితుడుని మళ్లీ చూచుట చాలా కష్టం.

సింగీతం ప్రభాకరరావు, శేడంబి
వారి అగ్రహారం, బందరు.

'దర్గా'లో బేగం అబీదా ప్రార్థనలు : 4 శతాబ్దాల ఆచారానికి స్వస్తి

నాగపట్టణం, ఏప్రిల్ 19: నాలుగు శతాబ్దాలుగా వస్తున్న ఆచారానికి రాష్ట్రపతి భార్య బేగం అబీదా అహమద్ స్వస్తి చెప్పారు.

అక్కడ ముస్లింల దర్గాలో స్త్రీలప్రవేశం నిషిద్ధం. కాని బేగం అబీదా శ్రీ ఫకరుద్దీన్ వెంట దర్గాలో ప్రవేశించి 7 నిమిషాలసేపు 'ఫతిహా' జరిపారు.

మరో పవ్రదాయానికి కూడా దర్గా స్వస్తి చెప్పవలసివచ్చింది. రాష్ట్రపతి కి గౌరవార్థం దర్గా పగటి పూట తెరచి వుంచారు. మామూలుగా సాయంత్రం పూట తెరుస్తారు. పదేండ్ల క్రితం గవర్నరు వచ్చినపుడు మాత్రం పగటిపూట తెరవవలసి వచ్చింది.

14 పద్య

వేదా స్వరూపంగ విద్యాశ్చ
యుశాస్త్రార్థమయం ప్రభుం
బ్రహ్మాణం బోధయం త్యద్య
తథా త్వాం బోధయామ్యహమ్ 49

శిక్ష, వ్యాకరణం మొదలైన విద్యలలో వేదాలు స్వస్థిపర్చను బోధించినట్లు నిన్నిప్పుడు స్తుతిస్తున్నాను మేలుకో ప్రభూ!

ఆదిత్య స్వరూపంబీణ
యుశా భూతధరాం శుభాం
బోధయ త్యద్య స్వరూపం
తథా త్వాం బోధయామ్యహమ్ 50

చంద్రునిలో నున్న సూర్యుడు నలుగు జీవులుకున్నూ ఆధారభూతురాలైన భూమిని ప్రబోధించినట్లు, ఇప్పుడు నిన్ను మేల్కొలుపు తున్నాను. (మహారాజా! నమస్తే ప్రాతః సమయం మేల్కొన్నది. ఇక నీవూ మేలుకో.)

(ఉదయాస్తమయాలన్నవా సూర్య చంద్రులు ప్రాతఃకాలికి దిన్మండలాన్ని తెలుపుతూ ఉన్నట్లు నీవు ప్రాతఃకాలికి శివరహస్యం కలగాలని స్తుతిస్తున్నాను. మేలుకో.)

ఉత్తిష్ఠాశు మహారాజ!
కృత కౌతుక మంగళః
విరాజమాన వపుషా

అయోధ్యా కాండ

యామిజోల పద్మనాభస్వామి

మేలో రవి దివాకర: 51

మహారాజా! శీఘ్రంగా లే! చేచి పట్టాభిషేకోత్సవానికి తగిన మనస్సుతో కొలువుకి తరలివేయవలసి ఉంది. ఉదయగిరిపై సూర్యుడులాగ సింహాసనాసీనుడవై నిన్ను దర్శించి నీ ప్రజలు ధన్యులు కావలసి ఉన్నారు.

(సోమసూర్యా చ కావుష్ట!
శివ వైశ్రవణా వసి
వరుణ శ్చాగ్ని రింద్రశ్చ
విజయం ప్రదిశంతు తే
సూర్యచంద్రులు, అగ్నిదేవుడు, వరుణుడు, ఇంద్రాగ్నులు నీకు విజయము కలగుదురుగాక!

గతా భవతి రాత్రి:
కృతం కృత్య మిదం తవ
బోధయ్య నరశార్దూల!
కురు కార్య మనంతరమ్.

మానవేంద్రా! రాత్రి గతించింది. నీఆజ్ఞ ననుసరించి పట్టాభిషేకానికి సంబంధించిన దంతా మావంటివారు చెయ్యడమయింది. ఇక నీవు చెయ్యవలసేదే ఉంది. మేలుకో మహారాజా!)

(పై శ్లోకాలు రెండున్నూ అధిక పాఠమని యిద్దరు వ్యాఖ్యాతలు వ్యాఖ్యానించలేదు.)

ఉదితస్మర రామస్య
సమగ్ర సుభిషేచనం
పౌరజానపదాశ్చాసి
వైగమశ్చ కృతాంజలి: 52

శ్రీరాముని అభిషేకానికి రావలసిన సామగ్రి అంతా సిద్ధంగా ఉన్నది. పౌరులు, జానపదులు, వైశ్యవర్గం దోసిలిపట్టి నీఆజ్ఞకి వేచి ఉన్నారు.

స్వదుం పరిష్ట్వా భగవన్
బ్రాహ్మణై ర్బ్రహ్మ తిష్ఠతి
క్షిప్ర మాజ్ఞాప్యతాం రాజన్!
తథాకస్యాభిషేచనమ్. 53

బ్రహ్మజ్ఞుడు వసిష్ఠ మహర్షి బ్రహ్మ వేత్తలతో నీ రాకకి ఎదురు చూస్తున్నారు. బాలం చెయ్యక లేవివచ్చి కాలం నిర్ణయించి రామచంద్రుని అభిషేకోత్సవం జరిపించవలసిందని వసిష్ఠులవారికి, మంత్రులుకూడా సెలవీయవలసిందని కోరుతూన్నారు.

(సశేషం)

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, ఏప్రిల్ 19:—

వెండి కిలో

—కొనుగోలు ధర రు. 1215-00
అమ్మకపు ధర 1240—00
„ 10 గ్రాములు ధర రు. 12-75

బంగారం తులం

కొనుగోలు ధర రు. 595—00
అమ్మకపు ధర రు. 600—00

హైదరాబాద్‌లో నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 19: నూనెగింజల మార్కెట్టులో ఈ రోజు నోపెనింగ్ ధరలు ఇట్లా వున్నాయి:

ఆముదపు గింజలు 100 కి. రు. 160—00
„ నూనె 10 కి. రు. 36-00
„ పిట్టు 70 కి. రు. 27-00
వేరుశనగ గింజలు 80 కి. రు. 175-00
„ నూనె 10 కి. రు. 44-00
„ పిట్టు 70 కి. రు. 58—00

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, ఏప్రిల్ 19: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ల ధరలు ఏప్రిల్ 20 న ఇట్లా వుంటాయి: అమ్మకం రు: 11.05, కొనుగోలు రు: 10.75.

కాపిటల్ యూనిట్ అమ్మకపు ధరలు, యూనిట్ 1 కి రు. 108.50.

భూగర్భ జలాల అభివృద్ధిలో కొత్త అధ్యాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: భూగర్భ జలాల విషయమై ఇంతవరకు జరపబడిన అన్వేషణ ప్రోత్సాహకరమైన ఫలితాల నివ్వడంతో భారత్‌లో భూగర్భజలాల అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు అధికార ప్రకటన తెల్పుతున్నది.

దక్కన్ పీటభూమిలో నావరాళ్ళు, సున్నపు రాళ్ళు, నల్లరాళ్ళు విస్తారంగా ఉన్న ప్రాంతాలను, కొండ్రపాటి స్థాయిలో భూగర్భజలాలను అభివృద్ధి పరచడానికి కేటాయించారు. ఒక క్రమపద్ధతిలో పరిశోధనలు జరుపుతూవచ్చి ఆ పరిశోధనల ఆధారంగా కొన్ని ప్రాంతాలలో భూమిని త్రవ్వడం ద్వారా భూగర్భజలాలను అన్వేషించడానికి పూనుకున్నారు. భూగర్భ జలాలు ఎంతమేరకు ఉన్నదీ, వాటివరిమాణం ఎంత ఉన్నదీ తెలుసుకోవడానికి ఈ అన్వేషణ యొక్క ఉద్దేశం.

భూగర్భజలాల అన్వేషణ, పరిశోధన ఆంధ్రప్రదేశ్, బీహారు, మహారాష్ట్రలోని వాపరాయి ప్రాంతాలకు విస్తరింపబడ్డాయి. ఈ అన్వేషణ సత్ఫలితాల నిచ్చింది.

రాష్ట్రప్రభుత్వాలు ప్రతిపాదించిన నిర్ణీత గ్రామాలకు నీటి సప్లయ్ కావించడం కేంద్ర భూగర్భజలమండలి నిర్వహించే ముఖ్యమైన పనులలో ఒకటి.

మాడూరిసమస్య

మీర్జాపాడు కొరత

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరిలో ఆడవారికి మరుగుదొడ్లు లేవు.

చావా శ్రీనివాసరావు, 6 వ తరగతి, జ. వ. హై. మీర్జాపాడు, పల్నాడు తాలూకా గుంటూరు.

సిప్పర సమస్య

సిప్పరలో 14000 మంది ఉన్నారు. వారికి మంచినీటి వసతిలేదు.

పచ్చిపులుసు గురుమూర్తి, సిప్పర, తాడేపల్లిగూడెం తాలూకా, (ప. గో.)

మీదికొండ బావుల సమస్య

మా వూరి చేదబావులలో నీరు ఉంది. చేదుకునేందుకు మోటలులేక జనం బాధపడుతున్నారు.

శేషరాజు కొమురయ్య, కేశరాజు మల్లయ్య గారి కుమారుడు, మీదికొండ గ్రామం, వరంగల్ తాలూకా.

చిత్రవిచిత్రం

జంటను చూసి కాంచన ప్రశ్న!

వనితావిహార్ వుద్యోగానికి రాజీనామా ఇచ్చిన జయంతి (వాణిశ్రీ) శ్రీమంతుడు రాజశేఖరం (అక్కినేని) కోరికపై ఆతని పర్సనల్ సెక్రటరీగా చేరింది. జయంతి మాటలన్నా, చూపులన్నా శేఖరానికి ఎంతో ఇష్టం. కానీ అది బయటికి కన్పించదు.

ఆరోజు జయంతి పుట్టినరోజు. సెలవు కావాలని రెండు రోజులు ముందుగానే శేఖరం పర్మిషన్ తీసుకుంది జయంతి. ఏదో బిజినెస్ పనిమీద రాజశేఖరం క్యాంపుకెళ్ళి, పుట్టిన రోజు కానుకను నేరుగా ఇస్తే తీసుకుంటుందో, తీసుకోదో అనే అనుమానంతో, క్యాంపు ప్రదేశాన్నుంచే ఒక వీర పార్సల్ చేసాడు. పార్సల్ అందుకున్న జయంతి ముందు సంభ్రమపడ్డా, తర్వాత నర్దుకుని, క్రొత్త వీరకట్టుకుని సునందతో (అన్నపూర్ణ) పికప్ కెళ్లింది. సినిమా వదిలే సమయంలో రాజశేఖరం తారస పడ్డాడు. ఇద్దరూ కలిసి మెట్టుదిగి వస్తుండగా రేఖారాణి (కాంచన) ఆ జంటను చూసి ఇరా ప్రత్యక్షమై

బలహీనవర్గాలకు కోటిన్నర గృహాలు: రఘురామయ్య వివరణ

విజయవాడ, ఏప్రిల్ 19: సమాజంలోని బలహీన వర్గాల ఇళ్ళ అవసరాలను తీర్చడానికి కోటిన్నర ఇళ్ళు కావలసి ఉంటుందని ప్రస్తుత అంచనాలను బట్టి తెలుస్తున్నదని, సాధ్యమైనంత త్వరలో ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం సర్వ విధాలా కృషి చేస్తున్నదని కేంద్ర వర్క్స్, గృహనిర్మాణం సార్వజనీన వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడిక్కడ తెల్పారు.

ఆయన శ్రీరామ సహకార గృహనిర్మాణ సంస్థ, విజయవాడ, కొత్త కార్యాలయ భవనాన్ని ఆవిష్కరిస్తూ భవిష్యత్తులో బలహీన వర్గాలు, తక్కువ రాబడి వర్గాలు, మధ్యరకం రాబడి వర్గాలకు ఇళ్ళు కట్టించి పెట్టడంలో సహకార సంస్థలు ముఖ్యమైన భూమికను నిర్వహించాల్సి ఉన్నదని చెప్పారు. పట్టణ భూపరిమితుల చట్టాన్ని అమలుపరుస్తున్న దృష్ట్యా, ప్రభుత్వం ఎవరి సాయం లేకుండా తనంతట తానే ఈ బ్రహ్మాండమైన కార్యాన్ని నిర్వహించలేనందున సహకారసంస్థలు పూనుకోవడం అవసరమని ఆయన తెల్పారు.

ఇటువంటి సహకార సంస్థలకు నిధులు, గృహనిర్మాణానికి ప్లానులను ఆమోదించడం వంటి సాధ్యమైన సహాయమంతటినీ ఇవ్వడానికి మంత్రి హామీ ఇచ్చారు.

ప్రారంభంలో మంత్రికి సంస్థ అధ్యక్షుడు శ్రీ అండవల్లి సత్యనారాయణ స్వాగతం పల్కారు. బలహీన వర్గాలకు, తక్కువ రాబడి వర్గాలకు మధ్య తరహా రాబడివర్గాల ఈ సంస్థ ఇళ్ళు కట్టించి పెట్టాలనుకుంటున్నది. ఈ పథకాన్ని అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వంతో చెప్పి సంస్థకు నలభై లక్షల రూపాయల మేరకు నిధులు కేటాయింపబడేట్లు చూడాలని ఆయన మంత్రిని కోరారు.

ఏ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకట నారాయణ అధ్యక్షత వహించారు.

రక్షణమంత్రి శ్రీ బన్సీలాల్ యిటీవల తూర్పురంగంలోని ఒక నైమానిక స్థావరాన్ని సందర్శించినప్పుడు విమానబలం అధికారులతో గోష్ఠి జరిపారు. అస్సాం ముఖ్యమంత్రి శ్రీ శరత్‌చంద్రసిన్హా కూడా చిత్రంలో వున్నారు.

చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పే స్త్రీలకు సలహాలు

కొచిన్, ఏప్రిల్ 19: లఘు పరిశ్రమలను నెలకొల్పడానికి ముందుకు వచ్చే స్త్రీలకు, యుద్ధంలో మరణించిన వారిభార్యలకు, సమాజంలోని ఇతర బలహీన వర్గాల వారికి సాంకేతిక, నిర్వహణ సంబంధమైన సలహాలనివ్వాలని రాష్ట్రాలలోని సాంఘిక సంక్షేమ మండలులకు ఆదేశింపబడింది.

కేంద్ర పరిశ్రమలశాఖ సహాయమంత్రి శ్రీ బి. సి. మజుందార్ నిక్కడ స్త్రీలకు మొదటి సారిగా నిర్వహింపబడిన ఏడు వారాల పరిశ్రమల నిర్వాహణ, అభివృద్ధి కోర్సుపూర్తయిన సందర్భంలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెల్పారు. కేంద్ర ప్రభుత్వం వారి లఘు పరిశ్రమల సేవా సంస్థ ఈ కోర్సు నిర్వహించింది. 32 మంది మహిళలు ఈ కోర్సుకు హాజరయ్యారు.

మహిళా పారిశ్రామిక వేత్తలకు అనాడైజింగ్, గాల్వనైజింగ్, ఎలక్ట్రోప్లేటింగువంటి పనులలో ప్రాజెక్టు వివేదికలను తయారు చేయడంలో శిక్షణ ఇవ్వాలని లఘు పరిశ్రమల శిక్షణ సంస్థలను కోరినట్టు శ్రీ మాల్కా తెల్పారు.

పారిశ్రామికవేత్తలు సులభమైన షరతులపై అప్పులు తెచ్చుకోవడానికి వీలుగా ఆర్థిక సహాయానికి సంబంధించిన వ్యవహార పద్ధతులను మెరుగు పరచవల్సివున్నట్టు ఆయన చెప్పారు. మండి వస్తువులకూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి పరపరా కావడానికి చర్యలు తీసుకుంటున్నారు.

భాజీపేట శ్రీరామకృష్ణ గ్రంథాలయ కార్యవర్గం

భాజీపేట (కడపజిల్లా), ఏప్రిల్ 19: స్థానిక శ్రీ రామకృష్ణ పుస్తక భాండాగారం 1976—77 కార్యవర్గానికి క్రింది వారు ఎన్నికయ్యారు. అధ్యక్షులు: శ్రీ డి. సుబ్బరాయశర్మ, ఉపాధ్యక్షులు: శ్రీ ఎన్. నారాయణయ్య, కోశాధికారి: శ్రీ ఎం. శంకరయ్య. కార్యదర్శి: శ్రీ మాలే సుబ్బయ్య, సభ్యులు: శ్రీయుతులు వారి సుబ్బరాయుడు, యర్రపల్లె మునులాలి, కడప వీరాంజనేయులు, బి. శాస్త్రి, బి. లక్ష్మారెడ్డి, ఆర్. రామకృష్ణారెడ్డి, మాడూరు వెంకటస్వామి, కొత్తపల్లి కాశింపీర.

గిరిజనుల కొట్లాటలో ఒక వ్యక్తి మరణం

భద్రాచలం, ఏప్రిల్ 19: మొరయ్యగూడెంలో ఇద్దరు గిరిజనుల మధ్య జరిగిన కొట్లాటలో ఒక వ్యక్తి మరణించినట్టు తెలుస్తున్నది.

పోలీసు సమాచారం ప్రకారం: సోందె చంద్రయ్య అబాక రాములు ఇద్దరూ పూర్తిగా తాగి అబాక పోలయ్య యింట్లో పెళ్లికి వచ్చారు. ఈ విల్లలో యిద్దరూ కొట్టుకున్నారు. దెబ్బతో అబాకరాముల మరణించాడు చంద్రయ్యను పోలీసులు అరెస్టు చేశారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వి. చెన్నయ్య దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల మందులు అంగళ్లలో విక్రయం

కర్నూలు, ఏప్రిల్ 19: ప్రభుత్వ ఆస్పత్రులకిచ్చిన మందులు, మార్చబుల్ ఇంజక్షన్లు, డాక్టర్లకు శాంపిల్స్‌గా యిచ్చిన మందులను అవుకులోని శ్రీ రామా మెడికల్ హాల్ నుండి, ప్యాపిలి శ్రీనివాస మెడికల్ స్టోర్సునుండి అనుమతిలేని మందుల విక్రయదారులు జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. బాలగంగాధర స్వాధీనం చేసుకున్నారు. శ్రీరామా మెడికల్ హాల్‌లో పట్టుకున్న మందులకు బిల్లులు లేవు.

శ్రీ బాలగంగధర యీ రెండు మందులంగళ్లపై దాడులు జరిపారు. స్వాధీనం చేసుకున్న మందులను కోర్టులో వుంచారు. (డ్రగ్స్) ఇన్‌స్పెక్టరు యీ కేసుల గురించి దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

హోటళ్లలో త్రాసులు: తమిళనాడులో ఉత్తర్వు

మద్రాసు, ఏప్రి 18: అధికారులు తినబండారాలను తనికీ చేయటానికి వీలుగా భోజన పదార్థశాలలు తమ తమ వాణిజ్య ప్రాంతాలలో త్రాసులను ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం నిన్న ఒక ఉత్తర్వు జారీచేసింది.

హోటళ్లలో తినుబండారాల గరిష్ట ధరలను, కనిష్ట బరువును నిర్ణయిస్తూ సోమవారం జారీచేసిన ఉత్తర్వు తదనంతర చర్యగా నిన్న రాష్ట్రప్రభుత్వం యీ ఉత్తర్వును జారీచేసింది. భోజన పదార్థశాలలో ప్రతి బిల్లు రెండు ప్రతులలో వ్రాయాలి. ఒకటి తనికీ నిమిత్తం అట్టిపెట్టాలనీ కూడా యీ ఉత్తర్వులో పేర్కొన్నారు.

భారత్‌కు రుణపడివున్న అమెరికా

నెల్లూరు, ఏప్రిల్ 19: భారత దేశానికి అమెరికా చేస్తున్న సహాయం ఒక సహాయంకాదు. అదేశం మనకు చాలా రుణపడివున్నది అని ఆంధ్ర విశ్వ విద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య అన్నారు.

స్థానిక 'పీపుల్స్ పోలీ క్లినిక్' స్థాపకుడు డాక్టర్ పి. రామచంద్రారెడ్డి వర్ధంతి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు:

'అమెరికా మన కేదో పెద్ద సహాయం చేస్తున్నదని అనుకుంటున్నాము. మన దేశంలో అగ్రశ్రేణి డాక్టర్లు, ఇంజనీర్లు ఎంతోమంది ఆదేశంలో పని చేస్తూ అమెరికాకు సేవ చేస్తున్నారు. ఈ సేవల విలువను లెక్క వేసినప్పుడు ఆ దేశం మనకు చేస్తున్న సహాయంకంటే చాలా ఎక్కువ' అని ఒక గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త తెలియ జేశారు అని శ్రీ బుల్లయ్య చెప్పారు.

భారత-రష్యా అంతరిక్ష శాస్త్రజ్ఞుల చర్చలు

మాస్కో, ఏప్రిల్ 19: అంతరిక్ష పరిశోధనలో ఇతోధిక సహకారంపై భారత-రష్యా అంతరిక్ష శాస్త్రజ్ఞుల నేడిక్కడ సంప్రతింపులు ప్రారంభించారు.

ఒక వారంపాటు జరిగే యీ సంప్రతింపులలో. భారత్ తొలిసారిగా ప్రయోగించిన 'ఆర్యభట్ట' వలని సాధించిన ఫలితాలను సమీక్షిస్తారు. 1977—78లో భారత్ రష్యన్ రాకెట్‌తో ప్రయోగించే రెండవ ఉపగ్రహానికి సంబంధించిన కార్యక్రమాన్ని, ఆర్థిక సమన్వయాలను గురించి చర్చిస్తారు. కొత్తగా జరిపే సమస్యీ అంతరిక్ష ప్రయోగాలగురించి కూడా చర్చిస్తారు.

నిన్న రాకెట్కుడకువచ్చిన భారత శాస్త్రజ్ఞుల బృందానికి డా. బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఈ బృందంలో డా. యు. ఆర్. రావు వున్నారు. రష్యన్ బృందానికి డా. నికొలాయ్ నోవికొవ్ నాయకత్వం వహించారు.

హిమాలయాల మంచుపై 2-వ ఉపగ్రహం పరిశీలన

మాస్కో, ఏప్రిల్ 19: భారతదేశపు 1977—78 లో ప్రయోగించనున్న రెండవ ఉపగ్రహం 'ఆర్యభట్ట' వలెనే నిజయవంతం కాగలదని 'ఇంటర్ కాస్మోస్' ఉపాధ్యక్షులు శ్రీ నికోలాయ్ నోవికోవ్ తమ ఆశాభావం వెల్లడించారు. రేపు సోమవారం నాటికి ఆర్యభట కక్ష్యలో ప్రవేశించి ఏడాది పూర్తవుతుంది.

ఒక గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ నోవికోవ్ రెండుదేశాల శాస్త్రవేత్తలు మొదటి ఉపగ్రహం ఫలితాలను గురించి సోమవారంనాడు ప్రారంభమయ్యే సమావేశంలో సమీక్షిస్తారని చెప్పారు. వారం రోజులపాటు ఈ సమావేశాలు జరుగుతాయి రెండవ ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించినన్నాళ్లాలు క్రొత్త సమస్యా ప్రక్రియలుకూడా చర్చకు వస్తాయిన్నారు. రెండవ ఉపగ్రహంకూడా ఆర్యభట అభివృద్ధి స్వరూపాన్ని కలిగివుంటుందని అయితే బరువు ఎక్కువగా వుండగలదని, సూతనఆర్థిక కార్యక్రమాలకు వీలుగా పెక్కు విధాలుగా మార్పు చేయబడుతుందని వివరించారు.

రెండవ ఉపగ్రహం సామగ్రి పరిమితంగా వుంటుందని, అది మైక్రోవేవ్ రేడియో మీటరును, టెలివిజన్ కెమెరాను తీసుకు వెడుతుందని చెప్పారు.

భారతనాయకులు ముఖ్యంగా శ్రీ మతి ఇందిరాగాంధి అంతరిక్ష టెక్నాలజీలో ముందడుగు వేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు.

హిమాలయాలపై మంచు గురించి పరిశీలన

1978 లో ప్రయోగించబడనున్న ఈ ఉపగ్రహం హిమాలయాలపై దిట్టంగా పేరుకుపోయివున్న మంచు గురించి పరిశీలనలు జరుపుతుందని సోవియట్ వ్యోమయాత్రికుడు పయోటర్ కిమ్‌క్ చెప్పారు ఎ. పి. ఎస్. ఈ విషయం వెల్లడిస్తూ ఈ ఉపగ్రహం ఇచ్చే సమాచారం ఆధారంగా భారతీయ శాస్త్రవేత్తలు మంచు కరిగే కాలంలో నదులలో నీటిమట్టం గురించి లెఖ్ఖవేయగలుగుతారని, తద్వారా పొలాలకు ఎంతనీరు వదలవచ్చునో తెలుసుకుంటారని, వరదలు గురించి ముందుగా హెచ్చరికలు కూడా చేయగలరని వివరించారు.

తొలి భారతీయ అంతరిక్ష యాత్రికుడు అంతరిక్షంలో ప్రవేశించే రోజు ఇక ఎంతో దూరంలో లేదని శ్రీ కిమ్‌క్ తెలియజేశారు.

ఆర్యభట ప్రయోగం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఆయన ఈ గోష్ఠి జరిపారు.

పీపుల్స్ డెయిలీ సలహా

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 19: మాజీ ఉపప్రధానమంత్రి శ్రీ టెంగ్ సియావో—పింగ్ పైనా, అధికారంలో ఇంకావున్న ఆయన అనుచరులపైనా విమర్శలు తీవ్రస్థాయికి చేరాలని పీపుల్స్ డెయిలీ తన సంపాదకీయంలో ఆదేశించింది.

టెంగ్-మావోల మధ్య ముఖాముఖి ఘర్షణ

హాంగ్‌కాంగ్, ఏప్రిల్ 18: చైనాలో సాగుతున్న మితవాద వ్యతిరేకోద్యమం మాజీ ఉపప్రధాని టెంగ్‌కు, చైర్మన్ మావోకు మధ్య జరిగిన ప్రత్యక్ష ఘర్షణ ఫలితమేనని పెకింగ్ పత్రిక పీపుల్స్ డెయిలీ ప్రకటించింది. పత్రికానాంపాదకీయాన్ని పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

గత ఏడాది సింగువా విశ్వవిద్యాలయానికి చెందిన కొందరు మావోకు వ్యతిరేకంగా వ్రాసిన అసత్య ఆరోపణల పత్రాన్నికి టెంగ్ ప్రోత్సాహంకలదని మావోయే స్వయంగా చెప్పారని ఈ పత్రిక తెలిపింది. ఆ పత్రంలో టెంగ్ పెద్ద ఎత్తున దాడికి సన్నాహాలు చేసినట్లు విశదమవుతుందని మావో గ్రహించారట. సింగువా సమస్య చెదురుపాటుగా వచ్చినదని కాదని, అది ప్రస్తుతం రెండు మార్గాల (విప్లవ రివిజనిస్టు) మధ్య మధ్య జరిగే పోరాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఆ సంపాదకీయంలో ఇంకా ఇలా వివరించబడింది:

"విప్లవ ప్రతిఘాతకులు ఎంత బలంగా వున్నట్లు టియెన్‌మిన్ స్క్వేర్‌లో జరిగిన ప్రదర్శనలు స్పష్టం చేస్తున్నాయి. ధనికవాద పంథా పునరుద్ధరణకు పార్టీలో వారు చొచ్చుకు వస్తున్నారు. ఏమయినా ప్రతిఘాత విప్లవం స్వల్పకాలమే వుండగలదని మావో అన్నారు. అభివృద్ధి నిరోధక విద్యాధికులు, బూర్జువాలు కంసి పార్టీ కేంద్ర సంఘానికి టెంగ్ ప్రధానమంత్రిత్వం పీఠాన్ని చేస్తూ దరఖాస్తు పంపడానికి కుట్ర పన్నారు. విప్లవ ప్రతిఘాత శక్తులకు ప్రతినిధి టెంగ్, ఆయన అనుచరులు గూండా పద్ధతికిదిగారు. అల్లర్లు లేపారు. నినాదాలు ఇచ్చారు. వారంతా కమ్యూనిస్టు వ్యతిరేకులు.

'మావోను విమర్శిస్తూ, పార్టీని చీల్చడానికి ప్రయత్నిస్తూ, వదంతులు వ్యాపింపజేస్తూ, సంతకాలు లేని ఉత్తరాలు వ్రాస్తూ విప్లవ వ్యతిరేక ముఠాలను సృష్టించే వారి నందరినీ అణచివేయడం సాగుతూనే వుంటుంది. ఇటీవల జరిగిన అల్లర్లు ప్రజలకు పాఠం నేర్పాయి. కనుక ఒక విధంగా అవి చెడు చేసినా మరో విధంగా మంచి కూడా చేశాయి. వర్గ శత్రువులను బట్టబయలు చేయగలిగాయి."

శ్రీహరికోట రాకెట్ కేంద్రం: గవర్నర్ సందర్శన

నెల్లూరు, ఏప్రిల్ 18: శ్రీహరికోట రాకెట్ కేంద్రంను గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా సందర్శించారు.

ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ వై. జె. రావు తదితర అధికారులు గవర్నర్‌కు స్వాగతం చెప్పి వివిధ విభాగాల చూపించారు. భారత్ తయారీ రాకెట్ శ్రీహరికోటనుంచి 1978 చివరి భాగంలోగాని 1979 ప్రారంభంలోగాని ప్రయోగించనున్నారని చెప్పారు.

వ్యవసాయ ప్రాతిపదికి పరిశ్రమలు నెలకొల్పాలని కోరారు. సహకార వ్యవసాయాన్ని అమలు జరిపే సందర్భంలో దిగువ స్థాయిలో వినిచేసేవారు పథకం విజయవంతం కావడానికి కృషిచేయాలన్నారు.

26 నుండి హైకోర్టుకు వేసవి సెలవులు

హైదరాబాదు, ఏప్రిల్ 19: ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఏప్రిల్ 26వ తేదీ సోమవారం నుండి జూన్ 4వ తేదీ శుక్రవారం వరకు (ఈ రెండురోజులు కలుపుకుని) వేసవి సెలవులని తెల్పుతూ ప్రకటన వెలువడింది.

ఏప్రిల్ 26 నుండి మే 15 వరకు న్యాయమూర్తులు శ్రీ ఎ. వి. కృష్ణారావు, శ్రీ కె. పున్నయ్య, మే 16 నుండి జూన్ 4వరకు న్యాయమూర్తులు శ్రీ ఎస్. మధుసూదన్‌రావు, శ్రీ ఏ. రఘువీర్ వేసవికాలపు న్యాయమూర్తులుగా పని చేస్తారు.

అత్యవసర దరఖాస్తుల విషయం చూడటానికి సెలవు కాలపు న్యాయమూర్తులు సెలవుల్లో ఆఖరి వారంలోని మంగళవారం మినహా ప్రతి మంగళవారం ఉదయం 10 గం. 30 ని. లకు కోర్టులో ఆసీనులవుతారు. అవసరమైనప్పుడు అత్యవసర పనులు చూడటానికి ధర్మాసనం ఏర్పాటు చేయబడుతుంది.

డెప్యూటీ రిజిస్ట్రారు శ్రీ డి. సూర్యారావు, అసిస్టెంటు రిజిస్ట్రార్లు శ్రీ పి. ఎం. రాధాకృష్ణయ్య, శ్రీ టి. సూర్యనారాయణమూర్తి సెలవుకాలపు ఆఫీసర్లుగా పని చేస్తారు.

వైద్య విద్యా విధానంలో మార్పులు: కరణ్ సింగ్ సూచన

ఆగ్రా, ఏప్రిల్ 19: జాతీయ వైద్య విద్యామండలిని ఏర్పాటు చేసుకోవడం ద్వారా దేశ వైద్య విద్య విధానంలో గట్టి మార్పులను తీసుకురావడం జరుగుతుందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణశాఖల మంత్రి డాక్టర్ కరన్‌సింగ్ నిన్న ఇక్కడ ఎస్. ఎస్. వైద్య కళాశాలలో స్నాతకోపన్యాసమిస్తూ తెల్పారు.

ఈ మండలి ఉన్నతస్థాయి పరీక్ష నొకదానిని నిర్వహించి వైద్య పట్టాలకోసం భారతీయులు విదేశాలకు పోవలసిన అవసరం లేకుండా చేస్తుందని ఆయన చెప్పారు.

భారత్‌లో ఏటా 12,000 మంది డాక్టరు పట్టభద్రులు తయారవుతున్నారు.

ఇకనుంచి వ్యాధి చికిత్సకన్నా వ్యాధి నిరోధానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని డాక్టర్ కరన్‌సింగ్ చెప్పారు.

వైద్యులు గ్రామాలలో సేవ చేయాలని ఆయన కోరారు. దేశంలో సుమారు నూరు వైద్య కళాశాల లున్నాయని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఒక్కొక్కదాని పర్యవేక్షణలో ఉంచడానికి నిర్ణయించామని ఆయన తెల్పారు. ఈ కేంద్రాలలో ఇంటర్నులు మాత్రమే కాకుండా సీనియర్ డాక్టర్లు కూడా పని చేయవలసి ఉంటుందని ఆయన తెలియజేశారు.

పరిమిత కుటుంబాలను కలిగి ఉండేట్టు ప్రజలకు నచ్చజెప్పడం ద్వారా వైద్యులు కుటుంబ నియంత్రణోద్యమంలో సరుకైన పాత్రను నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఒరిస్సా గవర్నర్

భువనేశ్వర్, ఏప్రిల్ 19: ఒరిస్సా గవర్నర్‌గా ఒరిస్సా ప్రధాన న్యాయమూర్తి శ్రీ శివనారాయణ్ శంకర్ నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

ఒరిస్సా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. కె. రాయ్, శ్రీ శంకర్ చేత ప్రమాణాదికాలు చేయించారు.

గుజరాత్ తవ్వకాల్లో బయటపడిన క్రీ. పూ. 1500 కాలపు రాతికట్టడాలు

పూనే, ఏప్రిల్ 19: గుజరాత్‌లోని సౌరాష్ట్రప్రాంతంలో జరిపించిన త్రవ్వకాల ఫలితంగా క్రీ.పూ. 1500 కాలం నాటి రాతి కట్టడాలు ఎన్నో బయల్పడినవని, ఇవి ప్రభాస్ సంస్కృతిని ప్రతిబింబిస్తున్నవని దక్కన్ కళాశాల పురావస్తు విభాగం అధిపతి శ్రీ ఎస్. బి. దేవ్ తెలిపారు. కళాశాల పురావస్తు విభాగ సిబ్బంది. గుజరాత్ ప్రభుత్వ పురావస్తుశాఖ అధికారులు ఈ త్రవ్వకాలు జరిపిస్తున్నారు.

దేశ విభజనానంతరం సింధూలోయ నాగరికత తాలూకు తొలి ఆధారాలు ఈ ప్రాంతం నుంచే లభించినవని ఆయన చెప్పారు. ప్రభాస్‌పట్టన్ సోమనాథ్‌కు 3 కి.మీ. దూరంలో వున్నది.

ప్రత్యేకమయిన సంస్కృతిని కలిగి ఉండిన ప్రజలనివసించి ఈప్రాంతం హరప్పా కాలం అనంతరం వరకు నర్మిల్లిందనిఅన్నారు. కొన్నిశతాబ్దాల పెద్ద ఎత్తున త్రవ్వకాలు జరిగినా సింధూలోయ నాగరికత ఈప్రాంతానికి విస్తరించినట్లు స్పష్టంగా ఏమీ ఆధారాలు కానరాలేదని అన్నారు. సింధూలోయ నాగరికత తరువాత దశలలో బహుశః ఈ ప్రభాస్ సంస్కృతి వర్ధిల్లివుండవచ్చునని సూచించారు. అయితే దానికి నిశ్చయాత్మకాధారాలు కలవన్నారు. ప్రజలు ప్రత్యేకమయిన కోణానికి చెందిన మృణ్మయపాత్రలు వినియోగించే వారని, వాటిపై ఎరుపు పసుపు రంగులు కనిపించాయని, రకరకాల ఆకృతులు కలిగి ఉన్నాయని వివరించారు. అంచులేని పాత్రవాటిలో ఒకటిని, పిడి అమర్చబడిన పాత్ర మంచోటను రంగులు చక్కగా చేయబడివున్నవని చెప్పారు.

పెనుకొండ సమితి సిబ్బంది సమావేశం

అనంతపురం, ఏప్రిల్ 19: పెనుకొండ సమితి సిబ్బంది సమావేశం సబ్‌కలెక్టర్ కుమారి సి.ఆర్. గాయత్రి అధ్యక్షతన యిటీవల జరిగింది. 20 అంశాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, కుటుంబ నియంత్రణను పాటించాలని, ఋణాలు పూర్తిగా వసూలు చేయాలని ఆమె సిబ్బందిని కోరారు. (స్వ. వి.)

సంగీత అకాడమీలో కర్నూల్ జిల్లాకు ప్రాతినిధ్యం లేమి: మంత్రిమునుస్వామి విచారం

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఏప్రిల్ 19: సంగీత అకాడమీలో కర్నూలు జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరమైన విషయమని మత్స్య శాఖమంత్రి శ్రీ దామోదరం మునుస్వామి అన్నారు.

నిన్న యిక్కడ రవీంద్ర ఆర్కెస్ట్రా అసోసియేషన్ 8వ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, సంగీతాన్ని గురించి ఏమీ తెలియనివారు కూడా కొందరు సంగీత అకాడమీలో సభ్యులుగా వున్నారని ఆయన అన్నారు.

సంగీత, నాటకాల వంటి కళలను ప్రోత్సహించడం ప్రజల విధి అంటూ, కర్నూలులో థియేటర్ నిర్మాణానికి ప్రజలు ఉదారంగా విరాళాలు యివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక్కడ కళ్యాణ మండపం నిర్మాణానికిగాను రు. 5 లక్షలు విరాళంగా యివ్వడానికి ఉదారులైనవారు ముందుకు వచ్చినప్పుడు కొందరు అడ్డేసిందారని, యిది కూడా విచారకరమైన విషయమని శ్రీ మునుస్వామి అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శాసన సభ్యుడు శ్రీ ఎం. శేషన్న మాట్లాడుతూ, సంగీత, నాటకాలలో ప్రతిభావంతులైన కళాకారులు కర్నూలులో వున్నారని, ఆంధ్రే ప్రత్యాహంలేక వారు వెనుకబడివున్నారన్నారు. ప్రతి జిల్లాలో థియేటర్ నిర్మాణం జరిగితే అభ్యుదయకులైన కళాకారులకు ఎంతో ప్రత్యాహం లభిస్తుందన్నారు.

జిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కేదారి సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య, శ్రీ పి. జి. సత్యనారాయణ కర్నూలులో త్వరగా థియేటర్ నిర్మించాలని కోరారు.

తొలుత శ్రీ కె. కృష్ణమూర్తి గౌడు వార్షిక నివేదికను సమర్పించారు. రవీంద్ర భారతి లాంటి థియేటరును యిక్కడ నిర్మించాలని కోరుతూ శ్రీ టి. ఎస్. రాముడు మంత్రికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. సుందరరామయ్య స్వాగతం చెప్పారు.

సంఘ సభ్యులు "యువతరం" నాటికను ప్రదర్శించారు.

నగర వార్తలు

హైదరాబాద్ నగర అసెంబ్లీ నియోజకవర్గాల వోటర్ల జాబితాలు

నగర అసెంబ్లీ నియోజకవర్గాల—ఖైరతాబాద్, హిమాయత్‌నగర్, కైరతాబాద్, నుంకపేట, అసఫ్‌నగర్, మహారాజగంజ్, కారవాన్, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట, చార్మినార్ నియోజకవర్గాల వోటర్ల ఎపిసాయిదా జాబితాలను మున్సిపల్ కార్పొరేషన్ ప్రచురించింది. కార్పొరేషన్ సర్కిల్ ఆఫీసు లన్నిటిలోను, ఎలెక్షన్ బ్రాంచి కార్యాలయం వద్దను యీనెల 1న ప్రదర్శించింది. ఈ జాబితాలలో చేర్చిన గ్రామీణ ప్రాంతాల వివరాలతో సహా వీటిని హైదరాబాద్ జిల్లా తూర్పు, పడమర, అర్బన్ తెహసీల్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగింది.

ఈ ముసాయిదా జాబితాలలో తమ పేర్లు లేని అర్హులైన వోటర్లు 6వ ఫారములో క్లెయిము దరఖాస్తులను ఎలెక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు (అదనపు కమీషనరు, రెవిన్యూ, మున్సిపల్ కార్పొరేషన్) ముందుగాని, అసిస్టెంట్ ఎలెక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు (సూపరింటెండెంట్, ఎలెక్షన్ బ్రాంచి, కార్పొరేషన్) ముందుగాని మే 1న గాని, అంతకుముందు గాని దాఖలు చేసుకోవచ్చు. జాబితాలో చేర్చిన పేర్లపై గాని, యితర వివరాలపై గాని ఆక్షేపణలేమైనా వుంటే, అందుకు సంబంధించిన 7, 8 ఫారాలలో వాటిని కూడా యిదే గడువులోగా దఖల్ పరుచుకోవచ్చు.

హెచ్. టి. వినియోగదార్ల సమావేశం

హెచ్. టి. వినియోగదార్ల సమావేశం ఈనెల 23న సా. 3.30 గం.కు విద్యుత్ సౌధ భవనంలోని 'క్లబ్ హాల్'లో జరుగుతుంది.

రాజా రత్నగిరి నాటకావిష్కరణ

భాగ్యనగరం సాహితీ సమితి అధ్వర్యాన దక్షిణమధ్య రైల్వే ఆవరణలో ఈనెల 14న శ్రీ గుడ్డూటి నరసింహారావు రచించిన రాజా రత్నగిరి నాటకావిష్కరణోత్సవం జరిగింది. శ్రీ పోతుకూచి సాంబశివరావు ఆవిష్కరించారు శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు నాటికను వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు బహూకరించారు

కర్నూలులో అటవీశాఖవారి వంటచెరకు డిపో

ఇక్కడ అటవీశాఖ వారు వంటచెరకు డిపోను ఏర్పాటు చేశారు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన యీ డిపోకు అటవీ శాఖాధికారి శ్రీ ఇ. వేణుగోపాలరావు నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

ఈ డిపోలో 10 కె. జి.ల వంట చెరకు రు. 1—75 పైసలకు అమ్ముతున్నారు. ఒక్కొక్కరికి 250 కె. జి.ల దాకా వంట చెరకు యిస్తారు.

శ్రీకృష్ణనగర్‌లో బ్రాంచి పోస్టాఫీసు

ఇక్కడ శ్రీకృష్ణ, నగర్‌లో తుంగభద్ర ఇండస్ట్రీస్ వెనుక బ్రాంచి పోస్టాఫీసుకు పోస్టాఫీసుల సూపరింటెండెంట్ శ్రీ ఎ. నారాయణరావు ప్రారంభోత్సవం జరిపారు.

కర్నూలు, ఏప్రిల్ 19: ఇక్కడ 34 మందిమంత్రిలో 'ఫ్రెండ్స్‌వైన్' దొంగతనం జరిగింది. దుర్బుద్ధులవాళ్లు కొందరు యీ నుండు హైదరాబాదునుండి తెచ్చుకుంటన్నట్లు తెలుస్తోంది.

మోటార్ సైకిల్ మీదుగా లారీ పోయి ఇద్దరి దుర్మరణం

నిజామాబాద్, ఏప్రిల్ 19: నేటి ఉదయం సుమారు 8 గంటల సమయంలో యిక్కడికి మూడు మైళ్ల దూరంలోవున్న జానకమ్మసేటువద్ద ఒక ఘోర ప్రమాదం సంభవించింది.

మోటర్ సైకిల్‌పైన గురుదాసాగౌడ్ (22), పెద్ద నారాయణ (30) అనేవారు పోతుండగా పగిలిపోయిన గాజుముక్కలు రోడ్డులో నిండిన లారీతో ప్రమాదం జరిగింది.

లారీ ఆయిల్టరిపై నుండి దూసుకుపోగా వారు అక్కడికక్కడే చనిపోయారు. డ్రైవరు పోలీసులకు లొంగిపోయాడు. బోధన్ పోలీసులు శవ పంచనామా జరిపారు.

ఇంతకు పూర్వము యిక్కడ ఎదురు ప్రమాదాలు జరిగినవి. (స్వ. వి.)

భారత్‌చే మరో 21 నౌకల కొనుగోలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: భారతదేశం అయిదవ సంవత్సర ప్రణాళిక అమలును సులభతరం చేయడంలో సహాయం మరో 21 నౌకలు కొంటుంది.

యుగోస్లావియాలోని 8, పోలండులోని 4, రుమేనియాలోని 2, క్రిటన్, బల్గేరియా దేశాలలోని రెండు చొప్పున 16 నౌకలు యిరవయిదు అర్డర్లు యివ్వటం జరిగింది.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

ఈ కాలపు పిల్లలు	ప్రభాత్, రీగల్, పారడైజు	
అస్తికోసం	కమల్, బాలాజి, శోభన, అంజలి	
మహాకవి క్షేత్రయ్య	సంగం,

జనాభావారీ పద్ధతిపై వినోదపు పన్ను : ప్రభుత్వ ఆమోదం

హైదరాబాదు, ఏప్రిల్ 19 : రాష్ట్రంలో వినోదపు పన్ను జనాభా వారీ పద్ధతిలో వసూలు చెయ్యాలనే ఆంధ్రప్రదేశ్ సినిమా ప్రదర్శకుల సంఘం సూచనను 25వేల లోపు జనాభా గల ప్రదేశాల్లో అమలు జరుపడానికి ప్రభుత్వం అంగీకరించిందని ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామారావు తెలియ జేస్తున్నారు.

సినిమా ప్రదర్శకుల లెక్కలలోహెచ్చుతగ్గులు చేర్పులు లోపాలు వుంటే రు. 10 వేలు జుల్మానా విధించ బడుతుందని, ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన ఉత్తర్వును పురస్కరించుకుని ఎగ్జిబిటర్లు ఆందోళన వ్యక్తపరిచారు. రాష్ట్రంలో ఎగ్జిబిటర్లంతా ఇక్కడ సమావేశమై సమస్యలను చర్చించుకుని ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చి అమలుజరుపవలసిందిగా సంయుక్తంగా విన్నవించుకున్నారు.

వారు ఇచ్చిన సూచనలలో వినోదపు పన్ను వసూలుకు జనాభా వారీ పద్ధతిఒకటి. లక్ష పైచిలుకు జనాభాగల ప్రదేశాల్లో 15 శాతం వినోదపు పన్ను వసూలు చెయ్యాలని, 75 వేలకుపైన 14 శాతం, 50 వేలకు పైన 13 శాతం, 25 వేలకుపైన 12 శాతం., 15 వేలకుపైన 11 శాతం, 7,500కుపైన 10 శాతం, 7,500కు లోపు జనాభాగల ప్రదేశాల్లోఒకేమొత్తంగా రు. 35 వసూలు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. 25 వేల లోపుగల ప్రదేశాల్లో ఈ పద్ధతి ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం ఒప్పుకున్నట్టు తెలుస్తున్నది. తక్కిన వాటి విషయంలో ఆలోచించి దశల వారీగా అమలు జరుపుతామని హామీ యిచ్చారు.

25 వేల లోపు జనాభాగల ప్రదేశాల్లో వున్న సినిమా థియేటర్ల మొత్తంసీట్లలో 2 శాతం ఫ్రీ పాస్‌లు, ప్రవేశపు రుసుం 10 పైసల నుంచి 25 పైసల వరకు పెంచడానికి కూడా ప్రభుత్వం అనుమతించినట్లు శ్రీ రావు వివరిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ సినిమా ఎగ్జిబిటర్ల సంఘానికి ఈ క్రింది కొత్త కార్యవర్గం ఎన్నుకోబడింది : అధ్యక్షుడు శ్రీ కె. రామారావు, ఉపాధ్యక్షులు శ్రీ కడియాల వెంకటేశ్వరరావు, శ్రీ బి. వి. బయ్యపరెడ్డి, కార్యదర్శి శ్రీ ఎ. గోపాలరావు, సహాయ కార్యదర్శి శ్రీ పి. బాలకృష్ణ, కోశాధికారి డా. టి. నందగోపాల్. శ్రీయుతులు కె. నరసింహారావు, జయసీతారావు, ఎస్. వి. సుబ్బారావు, ఉస్మాన్ అలీఖాన్, టి. హుచ్చు, బి. వి. నరసయ్య, హాజి సయ్యద్ ఖాదర్ సాహెబ్, ఎస్. కృష్ణమూర్తి, ఎ. మాధవరావు, ఎ. వెంకటరెడ్డి కార్య నిర్వాహక సభ్యులుగా నియమితులయ్యారు.

హైదరాబాదు జూబిలీ హాలులో జరిగిన మునిసిపల్ కార్పొరేషన్ల ఐదవ మహాసభలో కేంద్ర వర్క్స్ గృహనిర్మాణము పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య యీ 17 న ప్రసంగించారు. మహాసభకు ప్రారంభోత్సవం జరిపిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, పురపాలకమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు, కేంద్ర గృహనిర్మాణశాఖ సహాయమంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ ప్రభృతులు చిత్రంలో వున్నారు.

ప్రభుత్వరంగం సంస్థలకు హాకర్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: ప్రభుత్వరంగం సంస్థలు తమ సిబ్బందిని ఎంపిక చేయడంలో, ఎక్కువగా లక్ష్యమును దృష్టిలో వుంచుకోవాలని, పరిశ్రమల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. హాక్సర్ సూచించారు.

ఇక్కడ ఒక సదస్సులో మాట్లాడుతూ ప్రస్తుతమున్న నిరుద్యోగ, లేబర్‌పోలీ పరిస్థితులలో పై విధానాన్ని అనుసరించడం ముఖ్యమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అంగవైకల్య సంఘం

(స్వకీయ విలేఖరి)

జగ్గయ్యపేట, ఏప్రిల్ 19: రాష్ట్ర వికలాంగుల ప్రథమ సమావేశం ఇక్కడకు 20 కిలో మీటర్ల దూరంలో వున్న కోడూరులో జరిగింది.

ఈ సమావేశానికి ఆంధ్ర తెలంగాణాకు చెందిన అన్ని జిల్లాల నుంచి సుమారు 100 మంది వికలాంగులు హాజరయ్యారు.

ఈ సమావేశంలో 'ఆంధ్రప్రదేశ్ అంగవైకల్యస ఘం' స్థాపించి, వికలాంగులస్థితి గతులను మెరుగు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చెయ్యాలని తీర్మానించారు.

పరిశ్రమలలో వికలాంగులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రభుత్వ బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని, సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఒక విభాగాన్ని సృష్టించాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించారు.

కె.ఆర్. ఆర్. కళాశాలలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి శ్రీ అట్లూరి పురుషోత్తం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కేసిరి జితేంద్ర రెడ్డి, ముంద్రా సత్యనారాయణ, కంచెర్ల వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

శ్రీ జితేంద్రరెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ ముంద్రా సత్యనారాయణ కార్యదర్శిగా ఒక కార్యనిర్వాహక సంఘాన్ని ఎన్నుకున్నారు.

కర్నూలు ఆసుపత్రి అంటువ్యాధుల వార్డుకు రు. 25 వేల విరాళం

కర్నూలు, ఏప్రిల్ 19: ప్రకాశం శత వార్షికోత్సవ సంఘం కలక్టరు శ్రీ కె. కోస్రాం అధ్యక్షతన ఇక్కడ సమావేశమైంది. ఇంతవరకు జరిగిన పనిని వీరు సమీక్షించారు.

స్థానిక జనరల్ ఆసుపత్రిలో అంటువ్యాధుల చికిత్సా వార్డు నిర్మాణానికి రు. 25200 విరాళం ప్రకటించారు. ఈ వార్డు నిర్మాణానికి రు. 3.24 లక్షలు ఖర్చు కాగలదు. మిగత సొమ్మును ప్రభుత్వం భరిస్తోంది. దీని నిర్మాణం పూర్తి కావస్తోంది. త్వరలోనే దీనికి ప్రారంభోత్సవం జరుగగలదు. (స్వ. వి.)

కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి మహేంద్రనాథ్ సలహా

కర్నూలు, ఏప్రిల్ 19: ప్రజలకు 20 అంశాల కార్యక్రమం గురించి, దేశ నిజ పరిస్థితి గురించి చెప్పి ఒప్పించడం కాంగ్రెసు కార్యకర్తల విధి. ఇందుకు కృషి జరుగని నాడే ప్రజలకు విరోచన లేదు. ఇందుకు కార్యకర్తలు సత్ప్రవర్తనులై కృషి చేయడానికి ఎంతైనా వీలుంది. అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి అని పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, మార్కెటింగ్‌శాఖమంత్రి శ్రీ మహేంద్రనాథ్ ఇక్కడ వివరించారు.

కార్యకర్తలు దేశంలో ఏం జరుగుతోందో ముందు తెలుసుకోవాలి. దానిని ప్రజలకు తెలియజెప్పాలని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి అన్నారు. 20 అంశాల కార్యక్రమం అమలుచేస్తేనే సామ్యవాదసమాజం సాధ్యంకాగలదు. దేశాభివృద్ధికి, బలహీనవర్గాల, హరిజనుల సమున్నతికు పూనిక వహించిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని ఆయన అభినందించారు. కాంగ్రెస్ వాదులు తమలో తమకుగల విభేదాలను విస్మరించి 20 అంశాల కార్యక్రమం అమలుకు పాటుపడాలన్నారు.

సభకు అధ్యక్షత వహించిన పట్టణ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య స్వాగతం చెప్పారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మహమ్మద్ గౌస్, యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ కేదారి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. రామలింగయ్య, ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. కృష్ణమూర్తి, మైనారిటీ జాతుల సంఘాధ్యక్షుడు శ్రీ జె. వి. సత్రయ్య ప్రసంగించారు. (స్వ. వి.)

భారతీ తీర్థస్వాముల జన్మదినోత్సవం

శృంగేరి, ఏప్రిల్ 19:జగద్గురు శ్రీ భారతీ తీర్థ స్వాములవారి జన్మ దినోత్సవం ఈనెల 6 వ తేదీన శృంగేరిలో అత్యంత వైభవంగా జరిగింది. శృంగేరి పీఠాధిపతి శ్రీ మదభినవ విద్యాతీర్థ మహా స్వాములవారు, శ్రీ అనుముల రామనాథశాస్త్రి ప్రభృతులు స్వాములవారు పది కాలాలపాటు ధర్మ ప్రబోధం చేస్తూ వుండాలని శ్రీ శారదా చంద్రమౌళీశ్వరులను ప్రార్థిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం వసంత నవ రాత్రులలో ఇక్కడ రామ కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరిగాయి.

రచయితలకు విశాల దృక్పథం అవసరం: ప్రణబ్ ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 17 : రచయితలకు మానవతా దృక్పథం అవసరమని, విశాలమైన మానవతా దృక్పథంతోనే శరత్ దేశం అంతటా లక్షలాది పాఠకులను ఆకట్టుకోగలిగాడని కేంద్ర రెవిన్యూ బాంకింగ్ మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ ఆధ్వర్యంలో ఆంధ్ర సారస్వత పరిషత్తులో 16 వ తేదీన జరిగిన శరత్ చంద్ర చటర్జీ సంస్మరణ సభలో మాట్లాడుతూ, శరత్ ఒక ప్రాంతానికి, పరిమితమైన ఒక కుటుంబవ్యవస్థకు సంబంధించిన సమస్యలను మాత్రమే ఇతి వృత్తాలుగా తీసుకుని రచనలు సాగించారని, అయినప్పటికీ ఆయన రచనలలో అభివ్యక్తమైన ఉదాత్త ఆదర్శాలకు సార్వజనీనతను చేకూర్చిందని కేంద్ర మంత్రి అన్నారు.

శరత్ నవలలో పాలుపంచు ఎక్కువగా ఆకర్షించినది స్త్రీ పాత్ర చిత్రీకరణ అని, శరత్ స్త్రీమూర్తులు సమస్యలకు భయపడి తలవొగ్గే బేలలు కారని, పరిస్థితులను సాహసంగా ఎదుర్కొనగల సాహసమూర్తులని శ్రీ ముఖర్జీ అన్నారు.

శరత్ సామాన్యుని సమస్యలను గురించి తన నవలలో వ్రాశారని, అందుకే ఆయన సామాన్య ప్రజల అభిమాన రచయిత కాగలిగారని ఆయన అన్నారు.

సభకు డా. బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తూ, శరత్ మరణంతో సాహితీ లోకంలో తీరని లోటు ఏర్పడినదన్నారు. ఈ సంవత్సరం 15వ తేదీన శరత్ శత జయంత్యుత్సవాలు జరుగ నున్నాయని, ఆ సందర్భంగా సదస్సులు, సమావేశాలు మరికొన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సాహిత్య అకాడెమీ ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు.

శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మ శరత్ రచనల విశిష్టతను వివరించారు.

తొలుత శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతం చెప్పారు.

ద్రవ్యనిధికి భారత్ అప్పు చెల్లింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: భారత్ అంతర్జాతీయ ద్రవ్యనిధికి ఇదివరలో తాను తీసుకున్న 620 లక్షల ఎస్. డి. ఆర్. లకు (రు. 65 కోట్లకు సరిసమానమైన మొత్తాన్ని తిరిగి చెల్లించివేసినట్టు తెలుస్తున్నది.

భారత్‌కు ఇప్పుడు విదేశీద్రవ్యం నిల్వ తగినంతగా ఉన్నది. ఆ కారణంగా భారత్ నిధినుండి తాను తీసుకున్న స్వల్పకాలిక ఋణాలను కొంతవరకు తిరిగి చెల్లించ గలిగింది.

నూనె, ఆహారం, ఎరువులు అంతర్జాతీయ ధరలు విపరీతంగా పెరగడంతో భారత్ ఈ అప్పులను తీసుకోవలసి వచ్చింది.

కాని, భారత్ ఎగుమతులు పెరిగాయి. విదేశాలనుండి ఎక్కువడబ్బు, సహాయం వచ్చాయి. దానితో విదేశీద్రవ్యం పరిస్థితి మెరుగుపడింది.

అత్యవసర పరిస్థితి జాతి శ్రేయస్సుకే-కాసు వివరణ

త్రివేంద్రం, ఏప్రిల్ 19 : అత్యవసర పరిస్థితిని కొనసాగించడమా లేదా అనే విషయమై నిర్ణయం చేసేటప్పుడు జాతి ప్రయోజనాలకే ప్రధానంగా దృష్టిలో వుంచుకోవాలని దేశీయాంగ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

ఎమర్జన్సీ ఎంత కాలం? అని ఒక విలేకరి ప్రశ్నించగా తాము ముందుగా చెప్పలేమని జవాబిచ్చారు. దేశానికి ఇది చాలా మేలు చేసింది, ఈ మంచి పనులను సుస్థిరం గావించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో రాజకీయపు చెత్తుగడలు వేస్తున్న ప్రతిపక్షాలను అందరూ గమనించాలన్నారు. రాజకీయ కైదీల విడుదల జరుగుతున్నదని, అవసరాన్ని మించి ఎవరినీ నిర్బంధంలో వుంచే ఆలోచన లేదని చెప్పారు. ఎమర్జన్సీలో ఎన్నికలు గురించి అడగగా 1972 లో ఎమర్జన్సీ కాలంలోనే కొన్ని శాసనసభలకు ఎన్నికలు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల దృష్టిని మళ్లించడం ఇప్పుడు భావ్యం కాదన్నారు.

ఎన్నికల గురించిన నిర్ణయం రాజకీయమయినదా? అని ప్రశ్నించగా పరిస్థితి ఆధారంగానే నిర్ణయం జరుగుతుందన్నారు. నక్సలైట్ కార్యకలాపాలు దేశంలో చెదురుగా జరుగుతున్నట్టేనని, కేరళతోసహా ఐదు రాష్ట్రాలలో ఇవి సాగినవని చెప్పారు. ఈ కార్యకలాపాలు ఏదో ఒక్కప్రాంతానికి పరిమితమయినట్టేని కావన్నారు. కొన్నిచోట్ల ఇవి ఉధృతంగానే సాగుతున్నా, అందోళన చెందవలసిన పనిలేదని స్పష్టం చేశారు.

జనాభా సమస్యపై సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19: సహకార సంస్థలు—జనాభా సమస్యలు అనే అంశంపై ఈనెల 22, 23 తేదీల్లో ఇక్కడ, రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యాన, జూబిలీ హాలులో సదస్సు జరుగుతుంది. 22వతేదీన సదస్సుకు గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రారంభోత్సవం చేస్తారు. వైద్య ఆరోగ్య శాఖలమంత్రి శ్రీ కోడాటిరాజమల్లు అధ్యక్షత వహిస్తారు.

చుండుపల్లె పాఠశాల వార్షికోత్సవం

చుండుపల్లె, ఏప్రిల్ 19: స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది. శాసన మండలి సభ్యుడు శ్రీ పైడి నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఉదయం శ్రీ ఎం. శిద్దయ్యనాయుడు పతాకావిష్కరణ చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. చిన్నబ్బి పాఠశాల నివేదిక చదివారు. వివిధ ఆటలపోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. శ్రీ ఎం. రమేష్‌బాబు, శ్రీ బి. వి. పర్మ చాంపియన్ షిప్ గెలుచుకున్నారు. బాలికలలో కుమారి ఎస్. స్వరూపాబాలి చాంపియన్‌షిప్ గెలుచుకొంది. శ్రీ కె. వెంకురమణ నాయుడు బహుమతి ప్రదానం చేశారు. తొలుత శ్రీ కె. చంగళరాయ స్వాగతం చెప్పారు.

పాఠశాల అధ్యక్షుడు డా. టి. వి. రాఘవరావు, ఉపాధ్యక్షుడు డా. ఎస్. జనార్దన రెడ్డి, సర్పంచ్ శ్రీ పై. రవీంద్రరెడ్డి, శ్రీ శిద్దయ్య నాయుడు, శ్రీ ఎ. వి. కృష్ణమూర్తి గుట్టుకింద రాచపల్లె, హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. రామకృష్ణారెడ్డి ప్రసంగించారు.

ఏ. ఐ. సి. సి. కార్మిక విభాగం సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 19 : మన్యమున కార్మిక సమస్యలు గురించి అఖిల భారత స్థాయిలో చర్చించే నిమిత్తం అఖిల భారత కాంగ్రెస్ సంఘం తాలూకు కార్మిక విభాగం సమావేశం ఈనెల 21వ మధ్యాహ్నం జరుగనున్నదని ఐ. ఎన్. టి. యు. సి. జాతీయాధ్యక్షుడు అఖిల భారత కార్మిక సంస్థల కార్మిక సమస్యా కార్యదర్శి శ్రీ కె. వై. థామస్ తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు, కాంగ్రెస్ ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలియ జేశారు.

ఆకాశవాణి

మంగళవారం - ఏప్రిల్ 20

హైదరాబాదు-ఎ

ఉ. 6—10 భక్తిరంజని సదాశివబ్రహ్మేంద్ర కీర్తనలు 6—55 కొత్త పాట 7—15 చైతన్యరథం 7—30 చిత్రసీమ 8—25 జిల్లా సమాచార లేఖ 8—30 కర్ణాటక సంగీతం

మ 12—05 కర్ణాటక సంగీతం, 12—20 హిందీపాటం 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రసీమ 1—20 పాడి పంట 1—30 వనితావాణి.

సా 5—30 ఈపాట నేర్చుకుందాం 5—45 సంగీత సుధ: ఈమని శంకరశాస్త్రి: వీణ 6—35 గ్రామసీమలు 6—55 హాట్ హాట్ మంత్రి 7—15 గ్రామస్థుంరేడియో గోష్ఠి: ప్రత్యుత్తర వేదిక, పలుపంటలో పిట్టలపల్ల నష్టం: సంభాషణ 7—45 ఈనాటి విషయం 8—00 నాటిక 8—30 భారత భారతి 8—45 కుటుంబనియంత్రణ—జీవన ప్రమాణాలు:చర్చ 9—45రాగం, తానం, పల్లవి వాసా పద్మనాభరావు:గానం.

హైదరాబాదు-బి

ఉ 6—40 శుభోదయ అల్లా తేరేనామ్ 9—05 బి. డి పడేకర్:గానం.

మ 1—45 వాద్యసంగీత పన్నాలాల్ ఘోష్: వేణువు 2—00 ఫీల్మ్‌గానే ధా 8—05 హిందీ కార్యక్రమం, 8—25 వార్త సంగీత్ 8—35 సుగమ్ సంగీత్ 9—00 పన్నాలాల్ ఘోష్:వేణువు

యువవాణి

ఉ. 7—05 ఎస్. విజయలక్ష్మి: గానం 7—50 రేడియో కళాశాల, నవ్యసాహిత్యంపై స్వాతంత్ర్యోద్యమం డా. యస్. గంగప్ప ప్రసంగం, చిత్రగీతం.

సా. 6—10 హిందూస్థానీ సంగీతం: ఎస్. ఆండాళ్ళు: సితార్ 7—05 రంగులతెర చిత్రసీమ, క్రీడాలోకం.

విజయవాడ

ఉ.6—10 భక్తిరంజని దేశభక్తి గేయం రామదాసు కీర్తనలు, భజనలు 7—30 లయ విన్యాసం 7—45 చిత్రతరంగిణి 8—25 జిల్లా సమాచారలేఖ 8—30అరిపిరాల సత్యనారాయణ మూర్తి:వయొలిన్.

మ. 11—45 చిత్రతరంగిణి 12.05 అరిపిరాల సత్యనారాయణ మూర్తి:వయొలిన్ 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రతరంగిణి 1—20 ఏనిడి పంటలు 1—30 వనితా వాణి 2—10 చిత్రతరంగిణి.

సా. 5—30 సంగీత శిక్షణ (దేశభక్తి గేయం) 5—45 హిందీ పాటం 6—30 యువవాణి 7—00 మార్కెట్‌ధరలు 7—15 పంటసీమలు 7—45 హైదరాబాదువరె 8—00 నాటిక 8—30పాన్నాపాగడ 8—35 వాద్య బృందం 9—45 రాగం, తానం, పల్లవి హైదరాబాదు నుండి.

కడప

ఉ. 6—10 భక్తిరంజని: శారదా భుజంగ స్తోత్రం జేసీ కీర్తనలు 6—40 సుభాషితాలు పి. సుబ్బరామయ్య 7—30 కర్ణాటక సంగీతం అమంచర్ల సంగీతయ్య—నాదస్వరం 8—30 చిత్రమంజరి.

మ. 12—05 చిత్రమంజరి 1—00 కర్ణాటక సంగీత : అమంచర్ల సంజీవయ్య: నాదస్వరం.

సా. 5—45 చిత్రమాల 6—50 రాయలసీమ పరుల 8—00 నాటిక 9 45 రాగం, తానం, పల్లవి వాసా పద్మనాభరావు: గానం (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-ఎ

ఉ 8—20 వి వి సుబ్రహ్మణ్యం, వి. వి. రమణయ్య యుగళం, ఉమయాల్పురం కె. శివరామన్:మృదంగం, కృష్ణపురం ఎం. సైన్యనాథన్:ఘటం.

బెంగుళూరు

ఉ. 7—05 సంగీత సుధానుధి సాయిబాబయ్య.

నల్లొండ జిల్లాలో 5130 ఆపరేషన్‌లు

నల్గొండ, ఏప్రిల్ 19 : 1975—76లో నల్గొండ జిల్లాలో 4379 ట్యూబెక్టమీ ఆపరేషన్‌లు 751 వాసెక్టమీ ఆపరేషన్‌లు జరిగాయని జిల్లా కలెక్టరు శ్రీ పి. పి. విలియమ్స్ తెలియజేశారు.

నెలపోగుల పంచాయతీలో పన్నులు పూర్తిగా వసూలు

జనగామ, ఏప్రిల్ 19: జనగామ సమితి నెలపోగుల గ్రామ పంచాయితీలో 1975—76 సంవత్సరం పన్నులు పూర్తిగా వసూలైనాయి. ఇందుకు సర్పంచి శ్రీ బుక్కుల నారాయణ, విస్తరణాధికారి శ్రీ సమ్మయ్య అభినందనీయులు.

అమ్మబడును

స్టీము బాయిలర్లు, లోకో, వర్టికల్ టైప్ సర్టిఫికెట్లలో ఉన్నవి.

టంటర్‌రాజు, బాయిలర్ రిపేరర్సు

దాబాగార్డెన్సు,విశాఖపట్నం-4, ఫోన్:3114

BUSINESS

(1) గీర్ హాబింగ్ మెషీనుమీద గీర్లు కట్టింగు నకు. (2) 250 కేజీ న్యూమాటిక్ పవర్ హామర్ మీద పార్టింగులకు విడి కపాసిటీలు లభిస్తాయి. వివరములకు సంప్రదించండి: మెనర్స్: కృష్ణా మెటల్ ఇండస్ట్రీస్, కార్వాన్ రోడ్, లంగర్ హౌస్ దగ్గర, హైదరాబాద్ 500006. ఫోన్: 31468

జ్యోతిషము

బాబోవు 12 నెలల అదృష్టం కాలుడ్డుపై మీ పేరు, తండ్రిపేరు, పండుపేరు, సుమారు వయస్సుమీ అడ్రసు పంపితే వంశతరతరాలుగావస్తున్నకేరళజ్యోతిష్యములో వ్యాపారం, వృత్తి, ఉద్యోగ, ఆరోగ్యం, లాటరీ ధన అదృష్టం వగైరాలు నెలవారీగా వ్రాసి వి.పి. చేయబడును. రు. 2=40. ప్రపంచవిఖ్యాత ఎం. శాస్త్రి (బి. ఏ), జ్యోతిష పండితులు, పొత్తూరుపేట, గుంటూరు-1. (ఎ.పి.)

గమనించండి

ఉగాదినాడు జరిగిన డ్రాలో ఈ క్రింది నెంబర్లకు వరుసగా బహుమతులు వచ్చినవి. ఈ నెంబర్లుగలవారు 30-4-1976 లేదీ లోపలవచ్చి తమ తమబహుమతులనుపుచ్చుకొనవలెను.
202, 835, 192, 258, 571

కె. వి రావు,
మేనేజింగ్ పార్టనరు,
నిర్మల్ ఫుట్‌వేర్,
పోర్టుగేటు, రాజమండ్రి.

ది గుంటూరు కోఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్
శ్రీనివాసనగర్ కాలనీ, గుజ్జనగుండ్ల, గుంటూరు-4
టెండరు నోటీసు

పై సొసైటీయొక్క మూడవ కాలనీలో శానిటరి ఇన్‌స్టలేషన్స్ పనులకు ప్రెసిడెంటు, ది గుంటూరు కోఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్, శ్రీనివాసనగర్ కాలనీ, గుంటూరు-4 వారు సీలువేసిన టెండర్లు 26-4-76వరకు కోరుతున్నారు. టెండర్లు అదే రోజు సా. 5-00 గంటలకు తెరవబడును. టెండరుతోపాటు ధరావతుకుగాను రు 3000(మూడువేల రూపాయలుమాత్రం) డిమాండు డ్రాఫ్టు రూపంలో జతపర్చి పంపవలెను.

టెండరు షెడ్యూళ్ళు రు25లకు సొసైటీ పేర్న గుంటూరులో మార్చుకొనుటకు వీలుగలదు డిమాండు డ్రాఫ్టుతో సంపి 17-4-76 తేదికి తర్వాత ఏ పనిరోజులోనైనను ఉ. 11 గం.నుండి సా. 5.00 గంటలలోపు సొసైటీ ఆఫీసులో పొందవచ్చును.

(సం.) కె కృష్ణకిషోర్,
ప్రెసిడెంట్.

ప్రకాశమైన బిల్ సిరా
శ్రీయారిలు ఇండస్ట్రియల్ రిసెర్చికార్పొరేషన్
మదరాసు-600 041
బంగళూరు-560 008
/ADWAVE/IRC/373 TEL

"చచ్చినీకడుపున పుడతాను తల్లీ
"ఏమిటే? నాకడుపున పుడతావా?
ఒరేయ్ బావరా! తాండవగా
నాకడుపున పుట్టాలేగాని
ఆమీసాలతో మాత్రం వద్దు
కథ ప్రత్ 22 వ్యవధులు
ఉదయం ఆటతో ప్రారంభం
శ్రీ వనజా మూవీస్
వినవే గిరిజ
మాటలు పాటలు కథనం గౌతమ్ ఇళయరాజా సంగీతం లక్ష్మీనింస్

శ్రీశైల దేవస్థానము - శ్రీశైలము
టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు 'రిజిస్టరు' కాంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు శ్రీశైల దేవస్థానము, కార్యనిర్వహణాధికారి, శ్రీశైలములోనివారి, కార్యాలయమున తేది 15-5-76 సాయంకాలము 4-00 గంటల వరకు తీసుకొనబడును. టెండర్లు పైన తెలిపిన తేదీ సాయంకాలము 5 గంటలకు కార్యనిర్వహణాధికారిచే, అప్పుడు ఉన్న టెండర్లదారులగు, టెండర్లు తెరువబడును' వాటిని శ్రీశైల దేవస్థానము కార్యనిర్వహణాధికారి, శ్రీశైలమునకు పంపబడుయును. కవరు పై భాగమున, టెండరుదారుల పేరు, పనిపేరు వ్రాయవలెను. టెండరు దాఖలు చేయుటకు ముందు శ్రీశైలము వచ్చి ప్లాన్లు, రాయి దొరుకు ప్రదేశము చూచుకొనవలయును.

పనెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	ధరావతు మొత్తము	పెక్యూరిటి డిపాజిటు	టెండరు దాఖలమెంట్ విలువ	పని పూర్తి చేయువలసిన కాలము
1.	దేవస్థానములో డొనేషన్ స్కీము క్రింద శ్రీ జి. గురులింగప్పవారి, గుర్‌బర్గావారి డొనేషన్‌ల కట్టబడు 'సింగిల్ రూము కాటేజి'	రూ. 18,600	రూ. 465	—	రూ. 20	5 నెలలు
2.	శ్రీ బలరామగౌడు వనపర్తి, వారి డొనేషన్‌తో కట్టబడు సింగిల్ రూము కాటేజి.	18,600	465	—	20	5 నెలలు
3.	వెంకయ్య సత్రము దగ్గిర, దేవస్థానముచే నిర్మించబడు సింగిల్‌రూము కాటేజి	18,600	465	—	20	5 నెలలు
4.	శ్రీమతి, మల్లికార్జునుడు లండ్ సప్పు, అనకాపల్లివారి వారి డొనేషన్‌తో కట్టబడు, రెండు రూము కాటేజి.	32,000	800	—	20	5 నెలలు
5.	పాత వర్క్‌షాపునకు, పడమట ఉత్తరమున, దక్షిణమున గల, లోడ్లను తారు వేయుటకు.	3,900	97-50	—	20	1½ నెలలు

టెండరు షెడ్యూలు' షరతులు, జారీచేయు కాల పరిమితి 5-5-76 నుండి 10-5-76 వరకు టెండర్లు స్వీకరించు ఆఖరు తేది 15-5-76 సాయంకాలం 4 గం. వాటిని అదే రోజు సాయంకాలం 5 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు, షరతులు కార్యనిర్వహణాధికారి, కార్యాలయంలో పబ్లిక్ పెలవు రోజులు మినహా, మిగితా రోజులలో ఆఫీసు వేళలో తీసుకొనబడును.

ఏ కారణము తెలుపకయే, టెండరుకాని, లేక అన్నిటిని నిరాకరించ హక్కు కార్యనిర్వహణాధికారికి గలదు.

శ్రీశైలము, 13-4-1976.

పి. సీతారామయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

సవరణ

13-2-76 ఆంధ్రపత్రిక 5వ పేజీలో ప్రకటించిన శ్రీ మంతెన భావరాజు గారి సన్మానసభ ప్రత్యేకానుబంధంలో శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్‌ల జాబితాలో నత్తారామేశ్వరం సర్పంచ్ సత్తి శ్రీరామచెట్టి అని వున్నది. దానిని 1970-75 ఫిబ్రవరి వరకు అని చదువుకొనగోరతాం. ఈ పదవీకాలాన్ని పై ప్రకటనలో పొరపాటున ప్రచురించటం మరచిపోయినాము. ఇట్లు పొరపాటు దొర్లినందులకు చింతించుచున్నాము.

ఇట్లు,
ఆహ్వాన సంఘం, పెనుమంట్ర.

ఏప్రిల్ 28 విడుదల్ ఉదయం ఆటతో
"చాటుమాటు సరసంలో ఘాటు వున్నది"
సురేష్ మూవీస్
సెక్రటరీ
ఉత్కృష్టనటులు
నిర్మాత: డి. రామానాయుడు దర్శకత్వం: కె. యస్. ప్రకాశరావు
నవయువ నటులు చిరంజీవులు కృష్ణ, శోభన్‌బాబు, కాంచనమాలతో కలసి నటించిన
కొత్తపేట్ల

నేడే ప్రారంభోత్సవం
HMV
ODEON
ఆంధ్రుల అభిమాన అందాల గాయకుడు
శ్రీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారిచే
19-4-76 సోమవారం సాయంత్రం...3 గం॥లకు..
నీలిమా ఎంటర్‌ప్రైజెస్
హెచ్.యమ్.వి [ఎయిర్‌కూల్డ్]
"షో రూం"
పాతబస్ స్టాండు, గుంటూరు-3
SURYA ARTS

Sri Krishna Pub.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patr